Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool




ఆదివారం SUNDAY || 01.03.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 178 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah

### కాకినాడ జిల్లా బాణసంచా పేలుడుపై

# ప్రధాని మోదీ దిగ్భ్రాంతి...



### రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ జిల్లాలో చోటుచేసుకున్న ఘోర ప్రమా దంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఓ బాణసంచా తయారీ కర్మాగారంలో ప్రమాదవశాత్తు జరిగిన పే లుడు ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిం దని పే ర్కొన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ శనివారం ఒక ప్రకటన విడు దల చేశారు. "కాకినాడ జిల్లాలోని బాణసంచా కర్మాగారంలో ప్రమా దవశాత్తు జరిగిన పేలుడులో ప్రాణనష్టం సంభవించడం చాలా బాధాకరం. ఈ క్లిష్ట సమయంలో బాధిత ప్రజలు మరియు వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని ప్రధాని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయాన్ని కూడా ప్రధాని ప్రకటించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రమాదంలో గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు.

### రేవంత్ రెడ్డి, పార్టీ అధిష్టానం మీద

# విశ్వాసం ఉంది..

### రాజ్యసభ సీటుపై వి హనుమంతరావు - మొదటి నుంచి పార్టీ కోసం పని చేస్తున్నానని వెల్లడి



హైదరాబాద్, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): తనకు రాజ్యసభ అవకాశం కల్పించే విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీ అధి ష్టానం మీద పూర్తి విశ్వాసం ఉందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు అన్నారు. తెలంగాణలో రెండు రాజ్య సభస్థానాలు ఖాళీ కానుండగా, వాటి కోసం పలువురు రేసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో వీహెచ్ కూడా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, పార్టీలో తన పనితీరును చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీలో పని చేసిన వారికే పదవులు దక్కుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వికారాబాద్‌లో జరిగిన డీసీసీ శిక్షణ తరగతుల్లో చెప్పారని గుర్తుచేశారు. ఈరోజు వరకు పార్టీ కోసం పనిచేస్తూనే ఉన్నానని, అందుకే రాజ్యసభ అవకాశం ఇవ్వాలని కోరుతు న్నానని అన్నారు. పార్టీ కోసం తన పోరాట సామర్థ్యాలను చూసి అవ కాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అందరికంటే ఎక్కువగా తనమీద కేసులు నమోద య్యాయని అన్నారు. అయినప్పటికీ తాను భయపడటం లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఒక సిపాయిగా, గాంధీ కుటుంబానికి వి ధేయుడిగా పనిచేస్తున్నానని అన్నారు. తనకు రాజ్యసభ అవకాశంపై పలువురు కార్యకర్తలు ఫోన్లు చేస్తున్నారనితెలిపారు. తనకు ఫోన్లు చేసే వారికి ఒక విషయం చెప్పదలుచుకున్నానని, మన పని మనం చేసుకుంటూ వెళదామని అన్నారు. మిగిలినది అధిష్టానానికి వదిలి వేద్దామని వ్యాఖ్యానించారు. జీవితంలో ఎవరికీ అన్యాయం చేయని తనకు న్యాయం జరుగుతుందని అన్నారు.తనకు రెండుసార్లు అన్యాయం జరిగినాపార్టీ జెండా మోస్తూనే ఉన్నా నని తెలిపారు.

తనకు అవకాశం ఇవ్వాలని మల్లికార్జున ఖర్గేను కలిసిన ట్లు తెలిపారు. అవకాశం ఇవ్వాలని సోనియా గాంధీకి కూడా లేఖ రాసినట్లు తెలిపారు. గడిచిన పదేళ్లలో తనకు ఎలాంటి పదవి లేదని అన్నారు. ఈసారిఈ బీసీ బిడ్డకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు జాతీయ రాజకీయాల్లో చాలా పరిచయాలు ఉన్నాయని తెలిపారు. తాను ఢిల్లీలో ఉంటే మిగతా పార్టీలు, రాష్ట్రాలతో సమన్వయం చేసుకుని రాహుల్ గాంధీని ప్రధానిని చేయడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు.

# దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు

### - కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం



హైదరాబాద్, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అ మ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టు ముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేప థ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకా లే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కురూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామిజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్ర మం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారదపీఠం కింద 16 దేవాల యాలు,లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చ డమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబా ద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800మందిని రోడ్డున పడేశావు. నీపాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స కట్టాలంటే ఈ దేవాల యం స్థలమే దొరికిందా.. సరిగ్గాఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్‌వర్క్స అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు.

# నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే..

### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు




హైదరాబాద్, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మార్చి 4వ తేదీన జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏఐ సమావేశం నిర్వహణపై కొన్ని విమర్శలు వచ్చాయని.. కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రణాళికాబద్ధంగా జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్‌లుగా విభజించామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్‌లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉందని.. ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలని తెలిపారు. పారిశ్రామికీక రణలో తెలంగాణ.. దేశానికే ఆదర్శంగా ఉండాలని.. దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. 'సేవా రంగంలో వస్తున్న పెను మార్పులను పరిగణనలోకి తీసుకోవాలి. శాఖలపై ప్రతి ఒక్కరికీ సంపూర్ణ అవగాహన ఉండాలి. శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి. ప్రభుత్వ కార్యాల యాలు.. అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.

ప్రతి శాఖకూ సొంత భవనం ఉండాలి.. బడ్జెట్ ప్రతిపాదనలో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాలపై ప్రతి శాఖ దృష్టి పెట్టాలి.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి. సర్వీస్ సెక్టార్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలి.. ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులూ జరిగేలా చూడాలి. ఈ ఫైల్ విధానం ఉండాలి. నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపె నీలతో చేసుకున్న ఒప్పందాలు , పెట్టుబడులు గ్రౌండ్ కావాలి. పాత కాలం సర్వర్లను అప్‌డేట్ చేసుకోవాలి. సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..

### బాణసంచా తయారీ కేంద్రంలో ప్రమాదం

# 18మంది మృతి-పెరుగుతున్న సంఖ్య

### ఏపీలోని కాకినాడలో ఘటన



కాకినాడ,న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో శనివారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందారు. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది.


### కాంగ్రెస్‌లో గ్రూప్ తగాదాలు..

# సొంత నేతలపై రాహుల్ ఫైర్



**న్యూఢిల్లీ,** ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ తగాదాలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సీరియస్ అయ్యారు. ఇక పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే మల్లికార్జున ఖర్గే నేను కలిసి మిమ్మల్ని సెట్ రైట్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇకనైనా టీమ్‌గా పని చేయాలని లేదంటే మిమ్మల్ని రిజర్వ్ లో ఉంచుతానని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. శనివారం పంజాబ్‌లోని బర్నాలా జరిగిన బహిరంగ సభలో సొంత పార్టీ నేతలపై రాహుల్ గాంధీ చేసిన సీరియస్ కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు హాట్ టాపిక్?గా మారాయి. ఈ మీటింగ్‌లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి కూడా ఒక సందేశం పంపాలనుకుంటున్నాను.. నేతలు తమ మధ్య నెలకొన్న విభేదాలు పక్కన పెట్టండి. పార్టీ కంటే ఏ నాయకుడు గొప్ప కాదు. టీమ్ వర్క్ ఉంటేనే పని జరుగుతుంది. ఒక ప్లేయర్ బాగా ఆడితేనే మ్యాచ్ గెలవలేము. మన దగ్గర పూర్తి టీమ్ ఉంది. అందరూ సమిష్టిగా ఉండండి. లేదా మిమ్మల్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. అది మీరు ఎంత పెద్ద వారైనా సరే. మా నిజమైన బలం పార్టీ కార్యకర్తలే అంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. అయితే వచ్చే ఏడాది పంజాబ్??లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం అక్కడి నేతల మధ్య విభేదాలు రోజు రోజుకు తీవ్రం అవుతున్నాయి. అలాగే త్వరలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. మరో వైపు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి కాంగ్రెస్ నేతృత్వం వహించడం రాహుల్ గాంధీ నేతృత్వంపై చర్చ జరుగుతోంది. ఇటువంటి తరుణంలో సొంత పార్టీ నేతలపై చేసిన ఈ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# అభుదాబిలో చిక్కుకున్న తెలుగువాళ్లు



**హైదరాబాద్,** ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): అభుదాబిలో పలువురు తెలుగువాళ్లు చిక్కుకుపోయారు. అమెరికా నుంచి బయలుదేరి అభుదాబిలో ఇతిహాద్ విమానం ఆగింది. శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి రాత్రికి ఈ విమానం శంషాబాద్ చేరుకోవాల్సి ఉంది. ఈ విమానంలో సుమారు 100 మందికి పైగా తెలుగువాళ్లు ఉన్నారు. అభుదాబి ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఉన్న అమెరికా ఎయిర్ బేస్‌పై ఈ రోజు మధ్యాహ్నం ఇరాన్ వైమానిక దాడులు జరిపిన విషయం తెలిసిందే. ఎయిర్ బేస్‌పై మరిన్ని దాడులు జరుగవచ్చోమోనని అభుదాబిలో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో అబుదాబి గగనతలాన్ని అక్కడి ప్రభుత్వం మూసివేసింది. దీంతో ఎయిర్‌పోర్ట్‌లో తెలుగువాళ్లు చిక్కుకుపోయారు. ఈరోజు మధ్యాహ్నం నుంచి తీవ్ర ఆందోళనలో తెలుగు ప్రయాణికులు ఉన్నారు. కాసేపటి క్రితం హోటల్‌కు పంపతామని ఇతిహాద్ సిబ్బంది చెప్పారని... అయినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుగు ప్రయాణికులు చెబుతున్నారు. తమను ఆదుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, తెలుగు రాష్ట్రాల సీఎంలను ప్రయాణికులు కోరుతున్నారు.

# దేవాలయాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయి



– గ్రామ దేవతాలయాల శంకుస్థాపన
– ముత్యాలమ్మ అంకమ్మ మారెమ్మ దేవాలయాలకు శంకుస్థాపన చేస్తున్న గ్రామస్తులు

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** దేవాలయాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని లింగాల గ్రామంలో దాతల సహకారంతో గ్రామదేవతలైన ముత్యాలమ్మ అంకమ్మ మారెమ్మ దేవాలయాల నిర్మాణానికి పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం చేపట్టగా గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు ఇప్పటికే గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయాన్ని ఏర్పాటు చేసుకోగా శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర భక్తాంజనేయ స్వామి దేవాలయాలాన్ని దాతలు అందించిన సహకారంతో నిర్మించుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే శిథిలావస్థలో ఉన్న పురాతన గ్రామ దేవతల ఆలయాలను నిర్మించ తలపెట్టడం జరిగిందని దాతలు సహకరించి ఈ దేవాలయాల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలని తెలిపారు ముందుగా ఆలయాల శంకుస్థాపన వద్ద మామిడి తోరణాలను అలంకరించి శాస్త్రవేత్తంగా భూమి పూజ నిర్వహించారు అనంతరం తాపీ మేస్త్రీలు రావిరాల వంశీ కొన్నె నాగయ్యలను సన్మానించారు ఈ కార్యక్రమంలో కనకదుర్గమ్మ, శివాలయాల చైర్మన్లు కే సి రెడ్డి రాంకోటి రెడ్డి, దాచేపల్లి సుధాకర్, ఉప సర్పంచ్ రణపంగ లచ్చయ్య,వివిధ పార్టీల నాయకులు కేశిరెడ్డి శోభ రంగారెడ్డి, జూకూరి అంజయ్య, మామిడి శ్రీధర్, మజ్జిగపు నర్సిరెడ్డి,రణపంగ బుచ్చి రాములు, రణపంగ సాలయ్య,ఎడవెల్లి కృష్ణారెడ్డి, గార్లపాటి సైదిరెడ్డి, ముదిగొండ లక్ష్మీ నరసయ్య, రణపంగ దుర్గయ్య, మల్లెపల్లి దుర్గారావు, గుండు మట్టయ్య,సుంకరి నాగభూషణం, లోడంగి రవి, మామిడి బిక్షం, గార్లపాటి జగన్ రెడ్డి, తిప్పిరిశెట్టి వెంకన్న, పాల్వాయి ప్రభాకర్,జూకూరి శేఖర్,మామిడి రామచంద్రయ్య, తాటికొండ కృష్ణారెడ్డి,ఏపూరి సోమయ్య, పావన గుండ్ల వీరయ్య, సలిగంటి రమేష్, గార్లపాటి సుధాకర్ రెడ్డి,మహిళలు శ్రీ వాసవి, సులోచన, కవిత, రాములమ్మ, వరమ్మ, నాగమ్మ, అరుణ, జ్యోతి, రామ నర్సమ్మ, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ప్రతిభను గౌరవించాలి

**– తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి( టి ఆర్ వి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్నా**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** కొన్నిసార్లు శరీర లోపాలను చూసి మనుషులను తక్కువగా అంచనా వేస్తాం కానీ అవయవ లోపాలను చూసి కాదు వికలాంగుల ప్రతిభను గౌరవించాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి (టిఆర్‌ఎస్వి ) వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ మున్నా అన్నారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ



ప్రపంచాన్ని మార్చిన మహానుభావులలో ఎంతో మంది దివ్యాంగులు ఉన్నారో ఆ లోపం వారికి అడ్డంకి కాలేదని ముందుకు సాగడంలో అత్యంత అడ్డంకి శరీరంలోపం కాదని సమాజపు దృక్కోవడమే అంగవైకల్యం శరీరంలో ఉండాలి కానీ మనసులో కాదని మనసులో ధైర్యం ఉన్నవారికి ప్రపంచం కూడా నమస్కారం చేస్తుంది అన్నారు. వికలాంగులు ఏ పని చేయలేరని కాదు. చెయ్యనీయకపోవడం మనం చేస్తున్న పెద్ద తప్పు అవకాశం ఇచ్చే చెయ్యి ప్రోత్సహించే మాటలు అంగీకరించే మనస్సు ఇవే నిజమైన వారికి నిజమైన అవసరాలని ప్రేమ ఆదరణ గౌరవం ఇవి ఎడతెగని మానవ హక్కులు వికలాంగులకు ఇవి దయ కాదు వారి హక్కులు అని ప్రభుత్వం ఇటీవల వికలాంగులకు కల్పిస్తున్న ఎనిమిది రాయితీలు పింఛన్లు, విద్యా సదుపాయాలు ఉద్యోగాలలో రిజర్వేషన్లు వైద్య పరికరాలు వంటి పథకాలు పెరగడం సరిపోదని వాటిని చేరువ చేయడం పెరగాలని గ్రామీణ ప్రాంతంలోని ప్రతి దివ్యాంగుడికి ఆ పథకాలు చేరాలని ఆకాంక్షించారు.

వికలాంగులకు విద్య మనకు ఒక గొప్ప బాధ్యత అని పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతులు సహాయక ఉపాధ్యాయులు ప్రత్యేక వనరుల అవసరం చదువుతో వారు సమర్థులు అవుతారని ఆత్మగౌరవం విశ్వాసం పెరుగుతుందని ఉద్యోగ అవకాశాలు దివ్యాంగులు ఆధారపడే స్థితి నుంచి ఆత్మగౌరవం దిశగా తీసుకువెళతాయని అన్నారు వారి కోసం రూపొందించే ప్రభుత్వ భవనాలు పాఠశాలలు కార్యాలయాలు ఆసుపత్రులు ప్రయాణ సదుపాయాలు వికలాంగులకు సౌకర్యంగా ఉండాలి అని అన్నారు.ఒక ర్యాంపు నడవడానికి కాదు వారి గౌరవం కోసం నిర్మించాలని వికలాంగులపై కనికరం చూపడం కాదు మనలో వారిని సమానంగా చూడడం సమాజం నేర్చుకోవాలని అన్నారు దివ్యాంగులు సమాజానికి ఒక ఆస్తి అని వారిలో ఒక ప్రతిభను కనుగొనడానికి మనకు మంచి సంకల్పం కావాలని మానవత్వం అనేది మాటల్లో కాదు అండగా నిలిచే చిన్న చిన్న పనుల్లో ఉంటుందని అన్నారు. ప్రతి డిసెంబర్ 3 ఒక ఉత్సవంలో జరపడం కాదు ఒక ప్రమాణంలో స్వీకరించాలని మనం ఎక్కడ ఉన్నా ఏ స్థాయిలో ఉన్న ఒక దివ్యంగుడికి సహాయం చేయడానికి ముందు ఉండాలని వికలాంగుల ఆనందం మన ఆనందంగా భావించే రోజు వచ్చినప్పుడే అదే నిజమైన వికలాంగుల దినోత్సవం అవుతుందని మున్నా పేర్కొన్నారు.

# సృజనాత్మకతకు వేదికగా 'జయ సృష్టి--2026' సైన్స్ ఫెయిర్



కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్యసేన): కోదాడలోని జయ పాఠశాలలో శనివారం 'జయ సృష్టి--2026' పేరుతో సైన్స్‌ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే బొమ్మల కొలువు, నానోట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయెన్సెస్‌ను రిమోట్ ద్వారా నియంత్రించే ప్రదర్శన, ఫుడ్‌కోర్ట్, స్పేస్‌రూమ్ ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో తల్లిదండ్రులు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని, తమ పిల్లలు డాక్టర్లుగా సేవలందించడం చూసి ఆనందం వ్యక్తం చేశారు. ప్రదర్శనలో విద్యార్థులు పాఠ్యపుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రం, సామాజిక శాస్త్రాల అంశాలను అనువర్తనాలతో సులభంగా అర్థమయ్యేలా వివరిస్తూ సందర్శకులను ఆకట్టుకున్నారు. సమాజ సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు చూపే దిశగా సైన్స్ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.

ప్రతి సంవత్సరం 'జయ సృష్టి' నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం పెంపొందుతున్నదని కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు పాల్గొని విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు 'అరైవ్ అలైవ్'

**– కోదాడలో డ్రైవర్లకు ట్రాఫిక్ పోలీసుల అవగాహన**

**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్యసేన) :** పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ట్రాఫిక్ పోలీసులు 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ పరిధిలోని గుడబండ రోడ్డులో ఉన్న మైహోమ్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయ ఆవరణలో శనివారం ఈ కార్యక్రమం చేపట్టారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ వాహనాలు, ఓవర్‌లోడింగ్, హోటల్ దాబాల వద్ద అనధికార పార్కింగ్ వంటి అంశాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమేనన్నారు. పట్టణంలో హెవీ వాహనాలు నిబంధనలకు అనుగుణంగా మాత్రమే సంచరించాలని, నిర్దేశించిన మార్గాలను తప్పక పాటించాలని సూచించారు.

వాహనాల్లో అధిక లోడుతో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ఓవర్‌లోడింగ్‌పై ప్రత్యేక తనిఖీలు చేపడతామని తెలిపారు. హోటళ్లు, దాబాల వద్ద రోడ్లపై వాహనాలు




అనధికారంగా పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. ప్రతి వాహనదారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరహరి, కానిస్టేబుల్ భద్రాచలం, లారీ డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పత్రికలే పట్టుకొమ్మలు






**– టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**సూర్యాపేట, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** గత నెల 23న జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా మహాసభ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్ లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపీఎస్ శనివారం జిల్లా క్యాంప్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన పత్రికల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం ప్రజా సమస్యలను పరిష్కరించే దిశలో ముందుంటున్నారని అన్నారు. బాధ్యతాయుతమైన, పవిత్రమైన వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టుల సంక్షేమం, వారి న్యాయమైన హక్కుల కోసం యూనియన్ నూతన నాయకత్వం సమన్వయంతో సాధించుకోవాలని సూచించారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీరాముల కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు లింగాల సాయిబాబా, కార్యదర్శి నందిపాటి సైదులు, ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్, మీసాల నాగయ్య, సంయుక్త కార్యదర్శిలు పాల్వాయి అజయ్, జయరాం, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్, కార్యవర్గ సభ్యులు ఎల్. నాగరాజు, ఎస్. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేద్దాం

**– నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు పుట్టంగండి ముడావత్ శ్రీనివాస నాయక్**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** గిరిజన హక్కుల కోసం పోరాటం చేద్దామని నంగారా బేరి లంబాడి హక్కుల పోరాట



సమితి జాతీయ అధ్యక్షులు పుట్టంగండి మ ముడావత్ శ్రీనివాస నాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదలచేస్తూనాలుగుదశాబ్దాలుగా, గిరిజనులకు ఇండ్ల వట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, బస్తీ వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా గిరిజనుల తెగల ఉనికి ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కును కూలిపోతూ నిరాశ్రయులుగా మారుతున్న కోట్లాదిమంది గిరిజనుల హక్కులు కాపాడేందుకు ప్రభుత్వాలు పూనుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఆదివాసి హక్కుల కోసం కృషిచేయాలనికేంద్రంలోనిభారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు చట్టాలను కాలరాసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. దీనితో కోట్లాదిమంది గిరిజనులు నిరాశ్రయులుగా మారే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# మోదుగు పూల కనువిందు..



మండల కేంద్రంలో జాజిరి ఆడుతున్న చిన్నారులు....

**– జాజిరి.. జాజిరి.. పాటలు**

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** మండల వ్యాప్తంగా మోదుగు చెట్లు విరబూసి బాటసారుల మదిని దోచివేస్తున్నాయి వేసవి సీజన్ వచ్చిందంటే చాలు అన్ని చెట్ల ఆకులు రాలి చిగురులతో ఆకట్టుకోగా మోదుగు చెట్లు మాత్రం విరగబోసి పూలతో కనువిందు చేస్తుంటాయి మండల కేంద్రంలోని శివాలయం వద్ద గల పొలాల నడుమ ఉన్న మోదుగు చెట్లు ఎర్రని పూలతో ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సహజంగా కనిపించే మోదుగు చెట్లు ఎండాకాలం సమీపించే సమయంలో ఆరెంజ్ రంగు పూలతో కనుల విందుగా కనిపిస్తూ చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

జాజిరి.. జాజిరి పాటలు..

పండుగ ఏదైనా పల్లెల్లో ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. పిల్లలనుంచి పెద్దల వరకు తమదైన సందడితో ఆ పండుగకు మరింత వన్నెతెస్తారు. అసలే పల్లె పదాలతో సాహిత్య పరిమలాలు కొత్త గుబాలింపు వెదజల్లే పల్లెల్లో ఆ సందడి మరింత ఆసక్తికరంగా ఉంటుంది. రంగుల పండుగ హోలీ కంటే వారం ముందు నుండే గ్రామాల్లో చిన్నారుల జాజిరి పాటలు పల్లెల్లో ప్రత్యేకం. కాముని పున్నమిని పురస్కరించుకుని గ్రామాల్లో జాజిరి ఆడడం తరతరాలుగా వస్తున్న సాంప్రదాయం. చిన్నారులు యువకులు, ప్రతి ఇంటికి వెళ్లి కోలాటాలు చేతబూని జాజిరి.. జాజిరి ..జాజిరన్న.. కట్టపొంటి.. కట్టపొంటి ఒక్కటే నక్క... నక్కకు నాలుగు కాళ్ళు అందుకోయే చుక్క అంటూ జానపదాలు పాడుతుంటే ప్రతి ఇంటి వారు వారికి ధాన్యం కానుకగా ఇస్తారు. తెలంగాణ ప్రాంతంలో హోలీ పండుగ సందర్భంగా ఈ జాజిరి ఆట సంస్కృతి సాంప్రదాయాల బద్ధంగా నిర్వహించడం ఆనవాయితీ. మండలంలోని పలు గ్రామాలలో చిన్నారులు



ఆరెంజ్ రంగు పూలతో కనువిందు చేస్తున్న మోదుగు చెట్టు

ఆనందోత్సాహాల నడుమ జాజిరి ఆటను ఆడుతూ ఆనందిస్తున్నారు. గ్రామంలోని వీధుల్లో కోలలు కొడుతూ పల్లె పాటలు, ఆటలు ఆడుతుండడంతో ప్రజలు ఆసక్తిగా తిలకిస్తూ వారికి ధాన్యం వితరణ చేస్తున్నారు. అంతరించిపోతున్న ఈ కలలను చిన్నారులు ఆటలతో పెద్దలు తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ సంతోషంతో చిన్నారులకు స్వాగతం పలుకుతున్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



– వివిధ హోదాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** మండలంలోని గూడెపుకుంట తండా గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు వివిధ హోదాల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనపరిచారు జిల్లా విద్యాశాఖ అధికారిగా భూక్య మోకేష్, ఎంపీడీవో గా సంజయ్, తహసిల్దారుగా భూక్య మీనాక్షి, ఎంఈఓ జరిపుల జయంతి, ప్రధానోపాధ్యాయులుగా ధీరవత్ భార్గవి, ఉపాధ్యాయులుగా భూక్య అభి వర్షిత, గుగులోతు ఐషు, గుగులోతు అనూష, భూక్య నిహారిక, గుగులోత్ యామిని ఒకరోజు పరిపాలనను కొనసాగించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయుల బోధన ఎలా ఉంటుందో స్వయా అనుభవం ద్వారా తెలుసుకుంటారని ప్రాథమిక తరగతుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల మనసుల్లో చదువు మీద ఆసక్తి కలుగుతుందని తెలిపారు ఈ స్వపరిపాల దినోత్సవం విద్యార్థులు తల్లిదండ్రుల్లో సంతోషాన్ని నింపిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పానుగోతు యాదగిరి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ సేవలు అమోఘం

**– గుర్రం పోడు తాసిల్దార్ కరుణశ్రీ**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** నల్లగొండలో భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘమని గుర్రంపోడు తాసిల్దార్ కరుణశ్రీఅన్నారు. భక్తాంజనేయ సేవా సంస్థ నల్లగొండ చైర్మన్ సిరిప్రగడ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష పాడ్స్, పెన్నులు విద్యార్థులకు ఉపయోగపడే విద్యా సామాగ్రి పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. భక్తాంజనేయ సేవా సంస్థ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ చేరువ అవుతుందని, ఈ నేపథ్యంలో విద్యార్థులకు ఈరోజు విద్యా సంబంధిత సామాగ్రి అందజేయడఅభినందనీయమని అన్నారు.మరో ముఖ్యఅతిథి ఎంపీడీవో మహేష్ మాట్లాడుతూ యువకుడు అయినా ప్రధాన అర్చకులు సిరి ప్రగడ శ్రీనివాస శర్మ చేస్తున్న చేసల ఈ సేవ అమోఘమని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు జి అర్పణ ఉపాధ్యాయులు శ్రీదేవి విజయనిర్మల రామలింగమ్మ సృజన ఎండి సలీం నాగేశ్వరరావు వెంకటేశం నవనీత విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు బీసీ మహాధర్నా....



**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** మార్చి 02 (సోమవారం) హైదరాబాదులో జరిగే బిసి మహాధర్నాను విజయవంతం చేయాలని బిసి ఇంటలెక్చువల్ ఫోరం నల్గొండ జిల్లా ఇంచార్జ్ దేగల జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. సూర్యాపేటలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీలు మాటలు మాత్రమే మాట్లాడుతున్నాయని వారి అభ్యున్నతి కోసం ప్రత్యేకమైన బడ్జెట్ను ఇవ్వాలని అందుకోసం బీసీ సబ్ ప్లాన్ అమలు పరచాలని డిమాండ్ బీసీలను నిందించే సందర్భంలో వారిని చట్టబద్ధంగా కాపాడేందుకు బీసీ అట్రాసిటీస్ చట్టం రాబోయే శాసనసభ సమావేశాల్లో రూపొందించాలని రెండు డిమాండ్లతో పాటుగా అనేక ఇతర అంశాలను చర్చించేందుకు బడుగు బలహీన వర్గాల ఐక్యత ను మరింత పెంపొందించేందుకు పోరాట రూపాలు దోహదం చేస్తాయని అన్నారు. మార్చి 2న హైదరాబాదులో జరిగే మహాధర్నాకు విస్తృతంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. బీసీల ఐక్యత వల్ల ఇప్పటికే ఎన్నో విజయాలు సాధించామని రాజ్యాధికారమే పరమావధిగా తమ కార్యక్రమాలు ఉంటాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి వట్టే జానయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మల్లేష్ యాదవ్, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య యాదవ్, ఆత్మకూరు ఎస్ మండల అధ్యక్షులు బొల్లె సైదులు, యెగ్గడి మురళి, వట్టే లింగరాజు, తదితరులు పాల్గొన్నారు

# టైలర్స్ డే శుభాకాంక్షలు....



**– టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**
**– జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా**

హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన): కుట్టు మిషన్ పితామహుడు విలియమ్స్ హోవే సంస్మరణర్థం (ఫిబ్రవరి 28) టైలర్స్ డే సందర్భంగా దుస్తుల రూపకల్పనలో తమ ప్రతిభను చాటుతూ సమాజానికి సేవలందిస్తున్న టైలర్లందరికీ జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాజీ ఉల్లామాట్లాడుతూ టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆధునిక యంత్రాలు, శిక్షణ కార్యక్రమాలు, రుణ సౌకర్యాలు అందించాలని విజ్ఞప్తి చేశారు హుజూర్ నగర్ పట్టణ కేంద్రం లోని గాంధీ పార్క్ వద్ద శనివారం బాజీ ఉల్లా అధ్యక్షతన జరిగిన టైలర్స్ డే కార్యక్రమానికి మున్సిపాలిటీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని టైలర్స్ జెండా ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ టైలర్స్ డే సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. టైలర్ల సేవలు అమూల్యమైనవని మన రోజువారీ జీవితంలో ప్రతి సందర్భంలోనూ మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే దుస్తులను రూపొందించేది టైలర్లేనని ప్రతి కుట్టు వెనుక వారి కష్టం, ఓర్పు, నైపుణ్యం మరియు సృజనాత్మకత దాగి ఉందన్నారు. చేతివృత్తులకు రోజురోజుకూ తగ్గుతున్న ప్రాధాన్యతల మధ్య టైలర్లు తమ ప్రతిభతో సంప్రదాయాన్ని,ఫ్యాషన్ను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. నిరుపేద టైలర్స్ కుటుంబాలను ఆదుకుంటామని ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

అనంతరం బాజీ ఉల్లా మరియు పర్వతపు సతీష్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి కోలా ఉదయభాను, నాగారపు పాండు, టైలర్స్ యూనియన్ నాయకులు పర్వతపు సతీష్, డేవిడ్, ఎం శ్రీరాములు, సైదులు శ్రీనివాసరావు, జాని, కోటేశ్వరరావు,పీవీ రామారావు, రామకృష్ణ, సోములు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** సమాజ సేవలో లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లయన్స్ సర్వీస్ సెంటర్ లో ఇటీవల మున్సిపల్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, 45వ వార్డు కౌన్సిలర్ గందూరి పావని కృపాకర్, ఆరో వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఎన్నో సేవలు అందిస్తూ మన్ననలు పొందుతుందని తెలిపారు. సూర్యాపేటలో లయన్స్ కంటి హాస్పటల్ స్థాపించి ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం గర్వకారణం అన్నారు. 45 వవార్డ్ కౌన్సిలర్ గందూరి పావని మాట్లాడుతూ 45 వ వార్డులో ఎంతోమందికి ఉచితంగా లయన్స్ క్లబ్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మిరియాల సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు, మాజీ శాసనసభ్యులు దోసపాటి గోపాల్, సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, గుడిపూడి వెంకటేశ్వరరావు, యమ ప్రభాకర్, యమ రామమూర్తి, సంతోష్, పెండెం జనార్ధన్, తోట శ్యాంప్రసాద్, కక్కిరేణి చంద్రశేఖర్, లక్ష్మారెడ్డి, బడుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఫోన్‌పే యాప్‌తో కిరాణా వ్యాపారుల మోసం -- ఇద్దరు అరెస్ట్ సీఐ చరమంద రాజు వెల్లడి

**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** నకిలీ ఫోన్‌పే యాప్‌ను ఉపయోగించి కిరాణా వ్యాపారులను మోసం చేస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు తెలిపారు. హుజూర్నగర్ సిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. ఈ నెల 15న గరిడేపల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ సీతారాములు నిర్వహిస్తున్న నంది శ్రీ సాయి బాలాజీ కిరాణా దుకాణానికి కారులో వచ్చిన ఇద్దరు వ్యక్తులు రూ.25,000 విలువైన నూనె, బియ్యం, చక్కెర కొనుగోలు చేసి, ఫోన్‌పే ద్వారా చెల్లింపులు చేసినట్లు చూపించి నకిలీ ట్రాన్సాక్షన్ స్క్రీన్‌షాట్‌తో వ్యాపారిని మోసం చేసినట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు క్రైం నం.31/2026గా బీఎన్ఎస్ 318(4), 303(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం గరిడేపల్లి మండలంపొనుగోడు ఎక్స్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ముందరి నంబర్‌ప్లేట్‌ను ప్లాస్టర్‌తో కప్పిన ఏపీ39సీూ0820 నంబర్ కారును పోలీసులు ఆపి తనిఖీ చేయగా అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముత్యాల గోపి కల్యాణ్ (25), సిద్ధాపురం కార్తీక్ (21)గా గుర్తించామని చెప్పారు.



నిందితులు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఫేక్ ఫోన్‌పే యాప్ డౌన్‌లోడ్ చేసుకుని మేళ్లచెరువు, మట్టంపల్లి, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మిర్యాలగూడ, త్రిపురారం ప్రాంతాల్లో వ్యాపారులను మభ్యపెట్టి సుమారు రూ.2,06,747 విలువైన కిరాణా సరుకులు మోసం చేసి, వాటిని తక్కువ ధరకు విక్రయించి వచ్చిన డబ్బును ఖర్చు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైందని సీఐ తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ.1,26,000 నగదు, రెండు సెల్‌ఫోన్లు, అమేజ్ కారును స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరుస్తున్నామని చెప్పారు. కేసును ఛేదించిన గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, ఐడీ పార్టీ సిబ్బందిని అభినందించి, రివార్డుల కోసం ఎస్పీకి నివేదించినట్లు సీఐ చరమంద రాజు పేర్కొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్యసేన): ఆర్థిక, కుటుంబ సమస్యలతో బాధపడుతూ ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కోదాడ పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం... కోదాడ పట్టణంలోని ఆజాద్‌నగర్‌కు చెందిన యర్రబోయిన లింగయ్య (42) కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలతో మానసికంగా కలత చెంది ఉన్నాడు. గత నెల 26న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ ఎలుకల మందు సేవించి అపస్మారక స్థితిలో పడి ఉండగా, అతని తల్లి లక్ష్మీకాంతమ్మ గమనించారు. వెంటనే కార్తీకేయ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం హైదరాబాద్‌లోని నిమ్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ కె. శివశంకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# పరిశోధన దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** విద్యార్థులు చిన్న వయసులోనే పరిశోధన దృక్పథాన్ని పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, సిఐ చరమందరాజు అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనను వార్డు కౌన్సిలర్ దొంతి రెడ్డి పద్మతో కలిసి ప్రారంభించారు. సీవీ రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పరిశీలించారు. సైన్స్ మన జీవితంలో ప్రతి అడుగులోనూ భాగమై ఉందని అన్నారు. విజ్ఞాన శాస్త్రం సమాజ సమస్యలకు పరిష్కారం మార్గాలను చూపగలదని విద్యార్థులు వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుండి మంచి లక్ష్యాలను ఉంచుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించి భవిష్యత్తులో దేశాభివృద్ధికి ఉపయోగపడే శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు తోడ్పడతాయని అన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల తమ సృజనాత్మక ను ప్రదర్శిస్తూ పలు ప్రాజెక్టులను రూపొందించారు పర్యావరణ పరిరక్షణ స్మార్ట్ సిటీల నమూనా సౌరశక్తి వినియోగం వర్షపు నీటి సంరక్షణ తదితర అంశాలపై రూపొందించిన నమూనాలు ఆకట్టుకున్నాయి. ప్రతి ప్రాజెక్టు వెనుక ఉన్న సూత్రాలను విద్యార్థులు స్పష్టంగా వివరిస్తూ ప్రతిభను చాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి సులభ చంద్రశేఖర్, కోడి ఉపేందర్, డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేదే విజ్ఞాన ప్రదర్శన...



తుంగతుర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన): విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి వైజ్ఞానిక ప్రదర్శనలు వేదికగా నిలుస్తాయని జిల్లా సైన్స్ అధికారి దేవరాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మేరీ మదర్ పాఠశాలలోని విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఈ మేరకు విద్యార్థులు చిన్ననాటి నుండే కొత్త ఆలోచనలపై దృష్టిసారించి సాంకేతిక రంగంలో ఎదగాలని సూచించారు.

రోజురోజుకు సాంకేతిక రంగంలో అనేక మార్పులు వస్తున్నాయని వాటికి అనుగుణంగా ఆలోచనలకు పదును పెట్టాలన్నారు. సైన్స్ అంటేనే నిజమని ప్రకృతిలో దాగి ఉన్న ఎన్నో విషయాలను సైన్స్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. సైన్స్ ను అలవర్చుకుంటేనే జీవితంలో ముందుకు వెళ్ళగలమని పేర్కొన్నారు. నేటి సమాజంలోని సమస్యలకు పరిష్కారం సైన్స్ ఒక్కటే మార్గమని అది సృజనాత్మక ఆలోచనలతోనే సాధ్యమవుతుందని వెల్లడించారు. విద్యార్థులు చేసిన వైజ్ఞానిక



ప్రదర్శనలను అభినందించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్ మెర్సీ జాన్,వైస్ ప్రిన్సిపాల్ మెరినా,సైన్స్ ఉపాధ్యాయులు ఈరోజీ, ఉపాధ్యాయులు పాలకుర్తి గోపాల్ రావు,దానరి అశోక్,నబి,సతీష్,జవ్వాజి నాగరాజు,సుకన్య,సౌమ్య,ఉమ,జ్యోతి,స్వాతి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవం....



**హుజూర్నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని ఎండిఆర్ ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారత శాస్త్రవేత్త సివి రామన్ వెలుగుపై చేసిన విశిష్ట పరిశోధన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి తరగతి విద్యార్థులు పలు శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు. ముఖ్యంగా భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ లో నిర్వహించే ఉపగ్రహ వాహక నౌక ప్రయోగ నమూనాను ప్రతిరూపంగా రూపొందించడం ఆకట్టుకుంది. వివిధ రకాల శాస్త్రీయ నమూనాలు సందర్శకులను ఆకర్షించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజూర్నగర్ మండల విద్యాశాఖ అధికారి సైదా నాయక్, విద్యాసంస్థల అధ్యక్షుడు మేరెడ్డి దామోదర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నలబోలు భూపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, సైదులు, బ్రహ్మం తదితరులు హాజరై విద్యార్థుల ప్రదర్శనలు వీక్షించి అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు చిన్నబాబు, భద్రాద్రిబాబు, సునీత, రిజ్వానలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే చిన్నారుల విభాగం విద్యార్థులతో పుష్పోత్సవ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం విశేషంగా నిలిచింది.

# చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఎంవి సౌందర్య రాజన్ మృతి తీరని లోటు





**– కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి.**

**రంగారెడ్డి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఎంవీ సౌందర్రాజన్ పరమపదించడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు .సౌందరరాజన్ చిలుకూరు బాలాజీ దేవాలయ అభివృద్ధికి భక్తుల ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగావిశేష సేవలు అందించారని ఆమె గుర్తు చేశారు వారి ఆధ్యాత్మిక సేవలు భక్తుల పట్ల చూపిన నిబద్ధత ఎప్పటికీ స్మరణీయమనిఅన్నారు. సౌందర్ రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ వారి కుమారుడు సిఎస్ రంగరాజన్ ఇతర కుటుంబ సభ్యులకు ఈ కష్టకాలంలో భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని కోరుతూ, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు డాక్టర్ సౌందర్రాజన్ వియోగం దేవాలయానికి భక్తులకు తీరని లోటు అని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రికి ఈనెల 8న జరిగే ఆది జాంబవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ఆహ్వానం

**– ఆదిజాంబవ ధర్మసమాజం రాష్ట్ర కమిటీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** ఆదిజాంబవ ధర్మసమాజం రాష్ట్ర కమిటీ శనివారం తెలంగాణా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ ని జూబ్లీహిల్స్ లోని మంత్రి నివాసం లో కలిసి మార్చి 8న కొలనుపాక గ్రామంలో జరిగే అది జాంబవంతుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరు కావాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. రాష్ట్ర కమిటీ ఆహ్వానాన్ని స్వాగతించిన మంత్రి జాంబవంతుడి ఆలయ విశేషాలు రాష్ట్ర కమిటీ కార్యక్రమలు తెలుసుకుని చాలా సంతోషం వ్యక్తం చేశారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తప్పకుండ వస్తానని, అలాగే భవిష్యత్తు లో అదిజాంబవంతుడి ఆలయ అభివృద్ధికీ దేవాదాయ శాఖ నుండి కావాల్సిన సహాయ సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం



లో రాష్ట్ర అధ్యక్షులు కిన్నెర సిద్ధార్థ, రాష్ట్ర కార్యదర్శి మోత్కుర్ మల్లేష్, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు, సత్య నారాయణ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పడిదల ప్రసాద్ లు పాల్గొన్నారు.

## సంపాదకీయం

ఆదివారం, మార్చి 1, 2026

# రాజ్యాంగ శిల్పి రాజేంద్రప్రసాద్.....

భారతదేశానికి అధ్యక్షునిగా రాజ్యాంగం ప్రకారం భాద్యతలు నిర్వర్తిస్తున్న వ్యక్తిగా ఏ రాజకీయ పార్టీకి చెందకుండా స్వతంత్రుడిగా వ్యవహరించిన ప్రత్యేక వ్యక్తిత్వం భారత తొలి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ది. ఒక రాష్ట్రపతిగా పక్షపాత ధోరణి లేకుండా, స్వతంత్రంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పిన ఆదర్శ నేత ఆయన.1957లో రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతిని చేపట్టిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారు.

దేశానికి మొట్టమొదటి రాష్ట్రపతిగా స్వతంత్రంగా మెలిగి, ప్రధానిని గానీ పార్టీని గానీ రాజ్యాంగ నిర్మాణంలో జోక్యం చేసుకోనీక, తరువాత రాష్ట్రపతులకు ఉదాహరణగా నిలిచారు. ప్రజలు ప్రేమగా, గౌరవంగా 'బాబూ' అని పిలుచుకునే డా. రాజేంద్ర ప్రసాద్ (1884 డిసెంబర్ 3 ? 1963 ఫిబ్రవరి 28) భారత దేశపు మొట్టమొదటి రాష్ట్రపతి. 1950 నుండి 1962 వరకు రెండు సార్లు రాష్ట్రపతిగా బాధ్యతలను నిర్వహించారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి, భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరారు. మహాత్మాగాంధీ మద్దతు దారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1946 ఎన్నికల తరువాత నెహ్రూ మంత్రి వర్గంలో ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి. 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షులు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడిన నేత. రాజేంద్ర ప్రసాద్ బీహార్ రాష్ట్రంలో శివాన్ జిల్లాలోని జెర్దాయ్ గ్రామంలో 1884లో డిసెంబరు 3 న జన్మించాడు.

అతని తండ్రి మహదేవ్ సహాయ్ సంస్కృతం, పర్శియను భాషలలో పండితులు. తల్లి కమలేశ్వరీ దేవి ఎప్పుడూ రామాయణం నుండి కథలు వివరించేది. ఐదవ ఏటనే పర్షియన్ భాష, హిందీ భాష , అంకగణితం ను నేర్చుకోవడానికి ఒక మౌల్వీ (ముస్లిం పండితుడు) దగ్గరకు పంపించ బడ్డారు. తరువాత ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసారు. 12 సంవత్సరాల వయసులోనే రాజ్‌వంశీ దేవిని వివాహం చేసుకున్నారు. అటు తరువాత విద్యకై పాట్నాలో కె.ఘోష్ పాఠశాలలో చదువుకున్నారు. ఛాప్రా ప్రభుత్వ పాఠశాలలో చేరి కలకత్తా విశ్వవిద్యాలయ ప్రవేశ పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడై నెలకు రూ.30 ఉపకారవేతనం పొందారు. 1902లో అతడు కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో చేరాడు. మొదట్లో సైన్సు విద్యార్థి. 1904లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి ఎఫ్.ఎ ఉత్తీర్ణుడయ్యారు. అక్కడే 1905లో మొదటి స్థానంలో గ్రాడ్యుయేషన్ చేసారు. అతని అధ్యాపకులలో జగదీష్ చంద్రబోసు, ప్రఫుల్ల చంద్ర రాయ్ మొదలగువారు ఉన్నారు. ఆయన మేధాశక్తికి ఒక ఎక్జామినర్ (పరీక్షకుడు) ప్రభావితుడై అతడి పరీక్షా జవాబు పత్రంపై "పరీక్షకుని కంటే పరీక్షితుడు గొప్పవాడు" అనే వ్యాఖ్య రాశారు. 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ. ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. బి.ఎల్. ఆ తర్వాత ఎం.ఎల్. పూర్తి చేసి డాక్టరేట్ కూడా పొందారు. అన్నతో కలిసి స్వదేశీ ఉద్యమాన్ని నడిపారు. అతడు "ద్వాన్ సమాజం" లో క్రియాశీల సభ్యునిగా సేవలందించారు. అతడు పాట్నా కళాశాలలో1906లో జరిగిన బీహారీ స్టూడెట్స్ కాన్ఫరెన్సు ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ఉపాధ్యాయునిగా అనేక విద్యాసంస్థలలో పనిచేసారు. ఆర్థిక శాస్త్రంలో ఎం.ఎ పూర్తి చేసిన తరువాత అతడు బీహార్ లోని ముజఫర్‌పూర్ లాంగట్ సింగ్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా చేరారు. తరువాత ఆ సంస్థకు ప్రధానాచార్యునిగా తన సేవలనందించారు. తరువాత 1909లో కలకత్తాలోని రిప్పన్ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించడానికి గాను ఉద్యోగాన్ని వదిలి వెళ్ళారు. అతడు ఆ కళాశాలలో న్యాయవాద విద్యను అభ్యసించే సమయంలో కలకత్తా సిటీ కళాశాలలో ఆర్థికశాస్త్ర అధ్యాపకునిగా పనిచేసారు. 1915 లో "మాస్టర్ ఆఫ్ లా" పరీక్షలకు హాజరై ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడై బంగారు పతకాన్ని పొందారు. 1937లో అలహాబాదు విశ్వవిద్యాలయం నుండి న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీని పొందారు. 1916 లో, బీహార్, ఒడిషా రాష్ట్రాల హైకోర్టులలో చేరాడు. తరువాత 1917లో అతడు పాట్నా విశ్వ విద్యాలయంలోని సెనేట్, సిండికేట్ లో మొదటి సభ్యునిగా నియమింపబడ్డారు. న్యాయవాదిగా జీవితాన్ని ప్రారంభించిన అనతికాలంలో స్వాతంత్ర్య పోరాటంవైపు ఆకర్షితు డై, 1906లో మొదటి సారి కలకత్తాలో నిర్వహించబడిన భారత జాతీయ కాంగ్రెస్ వార్షిక సమావేశాల ద్వారా సంబంధాన్ని పెంచుకున్నారు. 2011లో రెండవసారి వార్షిక సమావేశాల సమయంలో జాతీయ కాంగ్రెస్ లో చేరారు. 1916 లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో మహాత్మా గాంధీని కలిసారు. చంపారన్ లో జరగనున్న నిజ నిర్ధారన కమిటీలోనికి తనతో పాటు స్వచ్ఛంద కార్యకర్తగా రావాలని మహాత్మా గాంధీ అతనిని కోరారు. 1918 లో'సర్చ్ లైట్'అనే ఆంగ్ల పత్రికను, ఆ తర్వాత 'దేశ్' అనే హిందీ పత్రికను నడిపారు.

సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048

# వైజ్ఞానిక శాస్త్రాలతోనే ప్రగతి...



మానవజాతి పరిణామ క్రమంలో నాటి పాత రాతి యుగం నుండి నేటి డిజిటల్ ఏఐ యుగం వరకు మానవ ప్రగతి ప్రయాణం అద్భుత మైలురాళ్లు దాటుతూ శరవేగంగా ఇప్పటి వరకు కొనసాగింది, రేపటి భవిష్యత్తులో కూడా కొనసాగుతుంది. మనిషి చేయని మాయా విచిత్రాలు లేవు, సృజించని అద్వితీయ అంశాలు కానరావు. అంతర్జాల వల భూగోళాన్ని చుట్టేసి భూమినే కుగ్రామంగా మార్చి వేసింది. ఒకనాటి ట్రంక్ కాల్, ల్యాండ్ ఫోన్, రేడియో, టేప్ రికార్డర్, సిడి ప్లేయర్, బ్లాక్ అండ్ వైట్ టివీ లాంటివి నేడు అంతరించిన జాబితాలో చేరిపోయాయి. వీటన్నింటికీ ధీటైన సమాధానంగా మన శరీరంలో స్మార్ట్‌ఫోన్ ఓ అదనపు అంగమై తిష్టవేసింది. కమ్యూనికేషన్ విప్లవంతో విశ్వ సమాచారం అంతా మన అరచేతుల్లో బంధీ అయ్యింది. మన జీవనశైలిలో విలక్షణ మార్పులు చోటు చేసుకున్నాయి. మానవాళి సాధించిన ఈ అపూర్వ విజయాలకు పునాదిగా వైజ్ఞానిక శాస్త్రం లేదా సైన్స్ ఆవిష్కరణలు నిలుస్తున్నాయి. వైజ్ఞానిక పరిశోధనల ఫలితాల ఆధారంగా అనువర్తనాలను అన్వేషిస్తూ సాంకేతిక లేదా టెక్నాలజీ పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. సైన్స్ అనేది వేర్లు, కాండం అయితే శాఖలు, పూలు, పండ్లు టెక్నాలజీ అవుతాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంతో భూమి కుగ్రామంగా మారి దూరాలు, దేశాల సరిహద్దులు రేఖామాత్రంగా మిగిలి పోయాయి. ప్రపంచం ఏ మూలన ఉన్న వ్యక్తితోనైనా క్షణాల్లో సులభంగా వీడియో కాల్ చేసే వెసులుబాటు కల్పించబడింది. మానవాళి జీవన ప్రమాణాలు కాలక్రమంలో అనునిత్యం మెరుగుపడుతున్నాయి. భారతదేశంలో ఆధునిక వైజ్ఞానిక శాస్త్రం విప్లవానికి, అత్యాధునిక పరిశోధనల పల్లకిని మోసిన ప్రఖ్యాత శాస్త్రజ్ఞులు ఎందరో మనకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. ఈ సర్వోత్తమ భారత శాస్త్రవేత్తల శ్రేణిలో ముందు వరుసలో నిలిచిన నోబెల్ బహుమతి గ్రహీత సర్ చంద్రశేఖర్ వెంకట రామన్ చేసిన సైన్స్ పరిశోధనలు ప్రపంచానికే దారి దీపంగా నిలిచాయి. 28 ఫిబ్రవరి 1928న సర్ సి. వి. రామన్ భౌతికశాస్త్ర పరిశోధన ఫలితాలుగా "రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)"ను ప్రతిపాదించి ప్రయోగాత్మకంగా రుజువు చేయడంతో ఆయనకు 1930లో నోబెల్ పురస్కారం దక్కింది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా 28 ఫిబ్రవరిన ప్రతి ఏట దేశవ్యాప్తంగా "జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం లేదా నేషనల్ సైన్స్ డే" పాటించడం జరుగుతున్నది. నేటి సైన్స్ పరిశోధన ఫలితాలపైన సిద్ధాంతాలు/సూత్రాలు/ప్రతిపాదనలు/ఆవిష్కరణలు రేపటి టెక్నాలజీకి ఊపిరి పోస్తున్నాయి. వైజ్ఞానిక శాస్త్రం నుంచి సాంకేతికశాస్త్రం పుట్టుకొచ్చింది. వైజ్ఞానికశాస్త్రాన్ని ఉపయోగించి మానవాళి జీవితాలను మెరుగుపరడానికి సాంకేతికశాస్త్రం పుట్టుకొచ్చింది. ఈ రెండు విభాగాలు నేడు విడదీయరానంతగా కలిసి పోయి 'శాస్త్రసాంకేతిక' రంగాలు లేదా 'సైన్స్ అండ్ టెక్నాలజీ'గా ఆవిర్భవించింది. అంతరిక్ష లోతులు చూడాలన్నా, వ్యవసాయంలో యంత్రీకరణ సంతరించుకోవాలన్నా, విద్యలో విప్లవాత్మక మార్పులు రావాలన్నా, వైద్య ఆరోగ్య రంగం ఆయుష్షును పెంచాలన్నా, వైజ్ఞానిక శాస్త్ర ఆవిష్కరణలే మూల ఆధారంగా నిలుస్తున్నాయి. 2026 జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవ ఇతివృత్తంగా "వైజ్ఞానికశాస్త్రంలో మహిళలు : వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ఉత్ప్రేరకాలు (వూమెన్ ఇన్ సైన్స్ : కటలైజింగ్ వికసిత్ భారత్)" అనబడే అంశాన్ని తీసుకున్నారు. జాతీయ వైజ్ఞానిక శాస్త్ర దినోత్సవం వేదికగా సైన్స్ పట్ల యువతుల్లో అవగాహన కల్పించడం, 'స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాల్లోకి మహిళలను చేర్పించడం, సైన్స్–టెక్నాలజీ రంగాల వైపుకు యువతుల అడుగులను వేయించడం, మహిళా శాస్త్రవేత్తల్లో పరిశోధనలను ప్రోత్సహించడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం, ప్రయోగశాలల సందర్శనలు, ప్లానిటోరియం సందర్శనలు, జంతు ప్రదర్శనశాలల సందర్శనలు లాంటి అంశాలను నిర్వహించవచ్చు. నేటి యువతలో టెక్నాలజీ వైపు ఉన్న మక్కువతో పోల్చితే సైన్స్ పట్ల ఆదరణ తగ్గుతున్నది. అర్హులైన యువతీయువకులు కెరీర్‌గా సైన్స్ రంగంలోకి రావడానికి మరింత కృషి జరగాలి. భారత శాస్త్రీయ ప్రగతిలో అద్భుతమైన కృషి చేసిన టాప్ 10 భారతీయ మహిళా శాస్త్రవేత్తలుగా ఆసిమా ఛటర్జీ – కెమిస్ట్ (సైన్స్ విభాగంలో పిహెచ్‌డీ చేసిన తొలి భారతీయ మహిళ ; 1917 – 2006), జానకి అమ్మాళ్ – బోటనీ (సైటోజెనటిక్స్ శాస్త్రవేత్త ; 1897 – 1984), అన్నా మణి (వాతావరణ భౌతిక శాస్త్రవేత్త ; 1918 – 2001), కమలా సోహోనీ (జీవరసాయన శాస్త్రంలో పిహెచ్‌డి ; 1912 – 1998), ఇరావతి కార్వే (భారత తొలి మహిళా ఆంత్రోపాలజిస్ట్ ; 1905 – 1970), రీతు కరిధాల్ – స్పేస్ సైంటిస్ట్ (రాకెట్ వూమెన్ ఆఫ్ ఇండియా), టెసీ థామస్ (మెసైల్ వూమెన్ ఆఫ్ ఇండియా), గగన్‌దీప్ కాంగ్ (వైరాలజీ, వ్యాక్సీన్ సైంటిస్ట్), నందినీ హరినాథ్ (ఇస్రో శాస్త్రవేత్త) లాంటి ఎందరో మహిళా శాస్త్రివేత్తలు నేటి యువతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరితో పాటు ఆనందీబాయ్ గోపాల్‌రావ్ జోషీ (తొలి భారతీయ గైనకాలజిస్ట్), రాజేశ్వరి ఛటర్జీ (భారతీయ తొలి మహిళా ఇంజనీర్), కల్పన చావ్లా (మహిళా వ్యోమగామి), డా: ఇందిరా హిందుజా ( భారతీయ తొలి మహిళా ఐవిఎఫ్ స్పెషలిస్ట్), అతిథి పంత్ (అంటార్కిటికా చేరిన తొలి భారతీయ మహిళా ఓషియానోగ్రాఫర్) లాంటి మహిళా శాస్త్రవేత్తలు మన శాశ్త్రసాంకేతిక రంగాలను సుసంపన్నం చేస్తూనే నేటి యువతులకు దారి దీపంగా నిలుస్తున్నారు. భారత ప్రథమ నోబెల్ పురస్కారం గ్రహీత అయిన చంద్రశేఖర వెంకట రామన్ 07 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. విశాఖపట్నంలోని పాఠశాల విద్య, మద్రాసు యూనివర్సిటీలో బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేస్తూ బంగారు పతకాలు పొందారు. 1907–33 మధ్య "ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్" విభాగంలో భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేశారు. 28 ఫిబ్రవరి 1928న పారదర్శక యానకం గుండా ప్రయాణించిన కాంతి ధర్మాలు మారుతాయనే అంశాన్ని కనుగొనడం జరిగింది. 'స్కాటరింగ్ ఆఫ్ లైట్' విషయంలో శాస్త్రవేత్త కె ఎస్ కృష్ణన్‌తో కలిసి 'రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)' అనే దృగ్విషయాన్ని ప్రతిపాదించారు. తన శిష్యరికంలో జిఎస్ రామచంద్రన్, విక్రమ్ సారాభాయ్, శివరామకృష్ణన్, పంచరత్నమ్, శ్రీనివాస కృష్ణన్, రామనాథన్ లాంటి ఎందరో భారత ప్రముఖ శాస్త్రవేత్తలు సైన్స్ రంగంలో ఎనలేని ప్రతిభను ప్రదర్శించారు. ఉద్యోగ విరమణ తర్వాత "రామన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్"ను నెలకొల్పి పరిశోధనలు కొనసాగిస్తూ "సర్" అనబడే గౌరవ బిరుదును పొందారు. భారత అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న"తో పాటు ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ, నైట్ బ్యాచిలర్, హుజెస్ మెడల్, లెనిన్ పీస్ ప్రైజ్ లాంటి ఎన్నో పురస్కారాలు పొందిన సర్ సి వి రాన్ 21 నవంబర్ 1970న తుదిశ్వాస విడిచారు. సైన్స్ అనబడే కత్తికి ఇరువైపుల పదును ఉంటుంది. సైన్స్‌ను మానవాళి సంక్షేమానికి లేదా విధ్వంసానికి కూడా వినియోగించవచ్చని నేటి డిజిటల్ యుద్ధాలు రుజువు చేస్తున్నాయి. సైన్స్ రూపొందించిన అణుబాంబులు క్షణాల్లో భూగోళాన్ని మరుభూమిగా మార్చవచ్చని మనకు తెలుసు. సి వి రామన్ చూపిన వైజ్ఞానిక శాస్త్ర బాటన యువభారతం నడుస్తూ ప్రపంచ దేశాలకే మన సైన్స్ పరిశోధనలు స్ఫూర్తి నింపాలని కోరుకుందాం, వికసిత్ భారత్ లక్ష్యాలను 2047 లోపు చేరడానికి యువతులు కూడా తమ వంతు కర్తవ్యాలను నిర్వహించడానికి ముందుకు రావాలని కోరుకుందాం.

# భారతీయ తొలి నోబెల్ గ్రహీత!



వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులపై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు.పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చు కుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్టు" ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో "నైట్ హుడ్" బిరుదుతో సత్కరించింది. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర వేంకట రామన్ 28–02–1928న తన పరిశోధనా ఫలితాన్ని ధృవపరచుకున్న దినాన్ని (నేషనల్ సైన్స్ డేజాతీయ విజ్ఞాన దినోత్సవము) గా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వ వినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెప లాడించిన మహా జ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింప జేసిన వ్యక్తిల్లో సర్ సీవి రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు.

తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్ గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాసై కలకత్తా ప్రభుత్వ ఆర్థికశాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్‌గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే.. పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్‌లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి.

కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. 'నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..' అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం, ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వంతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే "విజ్ఞానం అత్యుత్తమైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండేవారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలి రంగు కాంతి బహిర్గతమవుతుంది. దీనినే 'రామన్ ఫలితం' (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్దాంతం. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మైనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్ ను అభినందించారు.

అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్, ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కొంటున్నాం. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి సైన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్సు రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్సులో, పారిశ్రామిక రంగంలోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి "భారతరత్న", 1957 లో "లెనిన్ శాంతి బహుమతి" లభించాయి. కాంతి ప్రసరణపై జరిపిన పరిశోధనలకు "నోబెల్ బహుమతి" లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించాడు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూరులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్సు అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.... చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదు




- పట్టణ పోలీసు ఆధ్వర్యంలో నిర్వహించిన....డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన
- జాగ్రత్తలు, రోడ్డు నియమాలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు
- ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలనేది అరైవ్ అలైవ్ ఉద్దేశ్యం
- పోలీస్ సామాజిక సేవగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షల శిబిరం
- పరీక్షల అనంతరం అవసరమైన డ్రైవర్లకి కంటి అద్దాల పంపిణీ
- అరైవ్ అలైవ్ భద్రత మహా ఉద్యమం నిరంతరం
- జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్





**సూర్యాపేట, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** రోడ్డు ప్రమాదాల నివారణ, గమ్యం చేరడం ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర పోలీసు డిజిపి ప్రారంభించిన 'ఆరవ్ అలైవ్' మహా ఉద్యమం కార్యక్రమం 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో రవి పంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన వివిధ రకాల వాహన డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని శనివారం రోజున జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముందు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చును అన్నారు, ప్రపంచవ్యాప్తంగా సగటున రోజుకి 3500 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని భారత దేశంలో సమత్సర కాలంలో సుమారుగా 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నారని, తెలంగాణ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 7500 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని తెలిపారు. జిల్లాలో 2024 సంవత్సరంలో 278 మంది రోడ్డు ప్రమాదాలలో మరణించగా 2025 సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న పటిష్ట చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగామని 58 మరణాలు తగ్గించగలిగామని అన్నారు. డ్రైవర్ వృత్తి చాలా కష్టతరమైన పనిని ఈ వృత్తిని ఎంచుకొని నిర్విరామంగా కష్టపడుతూ డ్రైవర్లు ఆరోగ్యాలను లెక్క చేయడంలేదని ఎస్పి అన్నారు, డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని డ్రైవర్ యొక్క కంటి చూపు బాగా ఉంటే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని తెలిపారు. డ్రైవర్లకు వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అలాంటి వారు కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు పాటించాలి, కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని అన్నారు. చాలామంది డ్రైవర్లు కంటి చూపులు అశ్రద్ధ చేస్తున్నారని ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి ఇచ్చిన పిలుపు మేరకు ఆరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పట్టణంలో పోలీసుల అధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల వైద్య శిభిరం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి స్థానిక లైన్స్ క్లబ్ డాక్టర్లు, గ్లోబల్ కంటి అస్పటల్ డాక్టర్ల సహకారంతో ఈరోజు పెద్ద ఎత్తున కంటి పరీక్షలు నిర్వహించాం అని తెలిపారు. రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణించే వాహనదారులు వాహనాలను జాగ్రత్తగా నడిపి ప్రమాదాలను నివారించడం. రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకము, ప్రతి వహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, రోడ్డుపై ఎడమ వైపున వాహనాన్ని నడపాలి, ఎక్కడపడితే అక్కడ అవహనాలు నిలపవద్దు, తప్పుడు మార్గంలో వాహనాలు నదిప్తే ప్రమాదాలు సంభవిస్తాయి అన్నారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి అంటూ. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్వీచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు కలిగి ఉండాలి, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా 500 వందలకు పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ ప్రసన్న కుమార్, మాజీ శాసనసభ్యులు లయన్స్ క్లబ్ అధ్యక్షులు దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, పట్టణ సీఐ వెంకటయ్య, సీఐ లు రాజశేఖర్, నరసింహారావు, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, డివిజన్ పరిది ఎస్ఐ లు, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లు సంపత్, సతీష్ కుమార్, కంటి డాక్టర్లు రంజిత్ కుమార్, స్వాతి, గ్లోబల్ హాస్పటల్ యాజమాన్యం క్రాంతి, భిక్షపతి పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.






# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- పోలీసు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిర్వహించవద్దు.**
**... జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపిఎస్**

**సూర్యాపేట క్రైమ్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా నేటి (ఆదివారం) నుండి నెల రోజుల వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..,జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. బాణాసంచా, డీజే లు ఉపయోగించవద్దు అన్నారు.




# నారాయణ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు





**సూర్యాపేట కల్చరల్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక నారాయణ స్కూల్ నందు సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనేక సాంకేతిక అంశాలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులు ప్రదర్శించారు. మానవ శరీర భాగాలు, అవి పనిచేసే విధానాన్ని విద్యార్దులు ప్రదర్శించారు. నవగ్రహాలు, భూమి, చంద్రుడు సూర్యుడు ఇంకా అనేక వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రదర్శించారు. ప్రకృతిని, నీటిని ఎలా సంరక్షించుకోవాలి , గాలి కాలుష్యం కాకుండా ఎలా చూసుకోవాలి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనను పాఠశాల ఏజిఎమ్ రమేష్ రెడ్డి తిలకించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజిఎం వెంకట రమణారెడ్డి, ప్రిన్సిపాల్ శ్వేత, పుష్పలత, ఎవొ రహిముద్దిన్, శంకర్, ఎడి నాగరాజు, వెంకన్న, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ రవీందర్,, సైన్స్ టీచర్లు నజీర్,సతీష్,ఆనంద్, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# డాక్టర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించాలి






**- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** కాబోయే వైద్యులు పట్టణ ప్రాంతం తో పాటు, గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం పై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల లో నిర్వహిస్తున్న వైద కళాశాల వార్షికోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ ప్రాంతంలో ప్రజలకు 75 శాతం నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలు అందుబాటులో ఉన్నాయని,అయితే ఈ శాతం గ్రామీణ ప్రాంతంలో కేవలం 35% మాత్రమే ఉన్నాయన్నారు. ప్రభుత్వపరంగా ఆరోగ్య సదుపాయాలతో పాటు, ప్రాథమిక వైద్యరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ, ఇంకా 65% మంది గ్రామీణ ప్రాంతంలో ప్రజలు సరైన వైద్యశాలు పొందలేకపోతున్నారని, అందువల్ల వైద్యులందరూ గ్రామీణ ప్రాంతంలో వైద్య సేవలు అందించడంపై దృష్టి సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ అంతంలేని చదువని, భవిష్యత్తులో పీజీ, స్పెషలైజేషన్ కి ఇది ఉపయోగపడుతుందని, అంతేకాక ఎంచుకున్న సబ్జెక్టులో నిష్ణాతులు కావాల్సిన అవసరం ఉందని, అందుకు వైద్య విద్యార్థులు భవిష్యత్తులో మంచి సబ్జెక్టులు ఎంచుకొని విజయం సాధించాలని ఆశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ ను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు .



# సివి రామన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి



సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28 (సూర్య సేన): శాస్త్ర, సాంకేతికతలో దేశ ఔనత్యాన్ని చాటి చెప్పిన సీవీ.రామన్ స్ఫూర్తితో విద్యార్థులు పరిశోధనల్లో రాణించి నూతన అంశాలను ఆవిష్కరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్ ఎల్ ఎస్ స్కాలర్ స్కూల్లో ప్రిన్సిపల్ చికూరి సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా తో కలిసి సీవీ.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మారుతున్న కాలానుగుణంగా విద్యార్థులు సైన్స్ అంశాలపై దృష్టి ఉంచి పరిశోధనలో రాణించాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, నాయిని వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు విజయ శ్రీ, కరుణాకర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్లను ఆహ్వానించు...ఉజ్వల భవిష్యత్తును ఆశించు

లక్ష్యసాధనలో ఎవరైతే
ముందుంటారో సమస్యలను
సవాలుగా ఆహ్వానిస్తారో

నూతన ఆవిష్కరణలతో
సమగ్ర కార్యాచరణతో
సృజనాత్మకతను జీవనశైలి
గాఎంచుకొని నూతన
సాంకేతికతతో ముందడుగు
వేస్తారో ఉజ్వల భవిష్యత్తు
వారి సొంతమౌతుంది

లక్ష్య సాధనలో
వెనకడుగు వేయద్దు
సవాళ్ల సుడిగుండంలో
చిక్కుకున్న ధైర్యాన్ని వీడద్దు
కష్టం మనల్ని పీడించిన
ఇష్టాన్ని పెంచుకొని
గమ్యాన్ని చేరాలి

నిప్పులో కరిగిస్తేనే
బంగారం మెరిసేది
సవాళ్లను ఎదిరించి
నిలిస్తేనే చరిత్రలో
నిలిచేది మార్పును తెచ్చేది

భయాన్ని వీడండి
ఆత్మవిశ్వాసంతో
అడుగు ముందుకెయ్యండి
బాధ్యత భారం కావద్దు
నిరాశ నిస్పృహలను
నీథరి చేరనీయద్దు

నేటి శ్రమయే రేపటి
విజయానికి నాంది

సవాళ్లను స్వీకరించినవారికే
ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది
కష్టాల కడలిలో అలల తాకిడికి
భయపడకు ధైర్యమే నీకు దారి
చూపుతుంది సమస్యలు
సవాళ్లు నీ లక్ష్య సాధనకు
అడ్డుకారాదు
అవరోధాలను అవకాశాలుగా
మలుచుకో అభివృద్ధి పథాన
సాగిపో

సంకల్పం పట్టుదలతో బంగారు
భవిష్యత్తుకు బాటవేయాలి

ఇతరుల విమర్శలకు
విలువ ఇవ్వకు
నీ నమ్మకమే నీదారి కావాలి

ఓటమిని చూసి కుంగకు
ఎదురు దెబ్బలు పాఠాలుగా
మలుచుకో అనుభవాలను
గుణం పాఠంగా స్వీకరించి
విజయాలను సాధించు

సాహసమే ఊపిరిగా
పట్టుదలే పెట్టుబడిగా
ప్రగతి పురోగతియే లక్ష్యంగా
ముందడుగు వేయాలి

ముళ్ళ బాటను చూసి
వెనుకడుగు వేయకు
భయం నీథరిచేరితే



బానిసౌతావు

సవాళ్లను స్వీకరిస్తే
విజేతవౌవుతావు
నీ సాహసమే ఉజ్వల
భవిష్యత్తుకు వారధి
ప్రతిభతో ప్రగతికి సారథివై
ముందుకు సాగిపో

వికసిత భారత్ లక్ష్య
సాధనకై ఆత్మ నిర్భరతతో
వజ్ర సంకల్పంతో
ఉద్యుక్తులు కావాలి
జాతి ఉద్ధరణలో దివ్వెవై
వెలగాలి చీకటిని తొలగించాలి

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ**
**ఎకనామిక్ ఫోరం**
**ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్**
**కరీంనగర్9440245771**

# పరీక్ష సెంటర్ల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ**

**సూర్యాపేట, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పురస్కరించుకొని

జిల్లా వ్యాప్తంగా ఉన్న 30 పరీక్షా కేంద్రాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ, ఎంబీబీఎస్, డిసిహెచ్ తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సరియైన భోజనం చేయడంతో పాటు తగినంత నిద్ర తీసుకోవాలని, ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకావాలని సూచించారు.

పరీక్షా కేంద్రాలన్నింటిలో శిక్షణ పొందిన పారామెడికల్ సిబ్బందిని నియమించి, అవసరమైన ఔషధాలతో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వీటి పర్యవేక్షణ బాధ్యతలను సంబంధిత వైద్యాధికారులకు అప్పగించడమైనది అని చెప్పారు.

అన్నివేళలా అవసరమైన ఆరోగ్య మరియు వైద్య సేవలను అందించడానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలిపార.

# ప్రజా ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట





**సూర్యాపేట, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తుందని రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం పబ్లిక్ క్లబ్ లో వారు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి,
ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,లు పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అని మైనార్టీలకు పెద్ద పీట వేస్తోందన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హాయంలో ముస్లిం మైనార్టీలు ఏ రంగంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, కౌన్సిలర్స్ , ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన కేంద్ర బృందం





**– పర్యటన వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించిన కేంద్ర బృందం సభ్యులు**

**సూర్యాపేట కలెక్టరేట్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన నిమిత్తం కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన కేంద్ర బృందం సభ్యులు ఈనెల 26 నుండి 28 వరకు పర్యటించినది. తుంగతుర్తి మండలం తుంగతుర్తి గొట్టిపర్తి గ్రామపంచాయతీల ఉపాధి హామీ పనులను, రికార్డులను పరిశీలించారు, నూతనకల్ మండలం దర్శించర్ల, సోమ్లా తండా గ్రామ పంచాయతీలను సందర్శించి ఉపాధి హామీ పనులను రికార్డులను పరిశీలించారు. అనంతరం శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సందర్శన వివరాలను కేంద్ర కమిటీ సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కేంద్ర బృందం సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దిల్ కుష్ మీనా, సంజయ్ పాండే, జాగృతి రాయ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్యసేన) :** కోదాడ పట్టణంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అలరించిన స్వపరిపాలన దినోత్సవం



**– ఒకరోజు పరిపాలన చేసిన విద్యార్థులు**
**– ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన హెచ్ఎం, ఉపాధ్యాయులు**

**గరిడేపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు వేషాదరణ పాత్రతో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం శనివారం పలువురిని అలరించింది ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పరిపాలనలో భాగంగా వారికి కేటాయించిన పదవుల్లో అద్భుతంగా కొనసాగారు ఉపాధ్యాయులు విద్యాబోధన గావించారు. పాఠశాల చైర్మన్ గా స ఒకరోజు పరిపాలనలో భాగంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు , ఉపాధ్యాయులు బి సైదిరెడ్డి అభినందనలు తెలిపి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...

# సంక్షేమ పథకాల్లో బలహీన వర్గాలకు ప్రాధాన్యత నివ్వాలి...



**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్యసేన) :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి వారి అభివృద్ధికి తోడ్పడాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బరపటి కోటేశ్వరరావు కోరారు. శనివారం కోదాడలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని మరిన్ని ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టాలని, క్షేత్రస్థాయిలో అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు.

# అనారోగ్యంతో ఉన్న ప్రతాప్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం....



**కోదాడ/నడిగూడెం, ఫిబ్రవరి 28 (సూర్యసేన) :** నడిగూడెం మండలం కరివిరాల గ్రామ ఉపసర్పంచ్ రణబోతు కృష్ణారెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా, వారిని కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతాప్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అవసరమైన వైద్య సేవలు అందుతున్నాయా అని విచారించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, వైద్యుల సూచనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రతాప్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఏవైనా అవసరాలు ఉంటే తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యభిచార, జూద గృహంపై దాడి

**– 9 మంది అరెస్ట్**

**కోదాడ ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్యసేన) :** కోదాడ పట్టణంలోని వెంకటేశ్వర నగర్ కాలనీలో నిర్వహిస్తున్న వ్యభిచార, జూద గృహంపై పోలీసులు దాడి నిర్వహించారు. గత నెల 27న సాయంత్రం సుమారు 4.20 గంటల సమయంలో కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ కె. శివశంకర్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి రైడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 8 మంది పురుషులు, ఒక మహిళను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఈ నెల శనివారం కోదాడ కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## జయ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు



**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. విభిన్న ఆలోచనలతో రకరకాల ప్రయోగాలు చేయడం అభినందనీయమని అన్నారు.విద్యార్థులలో దాగి ఉన్న ఆలోచనలను సృజనాత్మకతతో విభిన్నంగా వ్యక్తపరచడానికి ఇలాంటి ప్రదర్శనలు దోహదపడుతాయని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం ఘనంగా




**నేరేడుచర్ల ప్రతినిధి, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేరేడుచర్లలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని శనివారంనిర్వహించారు. విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. భారత దేశానికి కీర్తి తెచ్చిన శాస్త్రవేత్త సివి రామన్ వెలుగుపై చేసిన విశిష్ట పరిశోధనను ప్రపంచానికి తెలియజేసిన రోజును జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంగా జరుపుకుంటారని ప్రధానోపాధ్యాయులు బట్టు మధు తెలిపారు. విద్యార్థులు శాస్త్రవేత్తల జీవితం, వారి పరిశోధనలు తెలుసుకొని స్ఫూర్తి పొంది ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు.విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రశ్నోత్తరాలు, వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామచంద్రస్వామి వారి శాంతి కళ్యాణం





**భానుపురి, ఫిబ్రవరి 28 సూర్య సేన) :** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో శ్రీ వేదాంత భజన మందిరంలో సీతారామచంద్రస్వామి వారి శాంతి కళ్యాణ ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగారాచార్యులు స్వామి అమ్మవార్లకు నూతన వస్త్రాలు అలంకరించి వేదమంత్రాల నడుమ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారి శాంతి కళ్యాణాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ వేదాంత భజన మందిరం కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్ల రావు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, వీరవెల్లి రామమూర్తి ఈగ వెంకటేశ్వర్లు,సోమ సుమన్, షీలా శంకర్, ధరూరి రాఘవాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాపరెడ్డి మృతి పట్ల సంతాపం

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28 (సూర్య సేన) :** పెన్ పహాడ్ గ్రామానికి చెందిన తోటి స్నేహితుడు దండ శ్రీనివాస్ రెడ్డి తండ్రి దండ ప్రతాపరెడ్డి గత వారం రోజు క్రితం గుండెపోటు మృతి చెందగా శనివారం ఆయన దశ దినకర్మకు 1995-96 పదవ తరగతి తోటి స్నేహితులు విచ్చేసి ప్రతాపరెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి నివాళులర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు సంతాపం తెలిపిన వారిలో కట్టోజు హరీష్, వగ్గు సోమన్న, మద్దిమడుగు నరేందర్, పిడమర్తి నాగయ్య, పద్మ, నంబి సతీష్, ఒగ్గు రవి, మేదరి సోమయ్య, దాచేపల్లి శ్రీనివాస్, దాసరి రవి తదితరులు ఉన్నారు.



# పేమెంట్ సేవల కోసం భారతీయ బ్యాంకులతో యాపిల్ చర్చలు




ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): డిజిటల్ చెల్లింపులకు సంబంధించి ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న భారత మార్కెట్లో ఇప్పటికీ ఫోన్‌పే, పేటీఎమ్, భారత్‌పే లాంటి దేశీయ చెల్లింపుల యాప్‌లదే హవా. ఈ నేపథ్యంలో గ్లోబల్ టెక్ దిగ్గజం యాపిల్ కూడా భారత డిజిటల్ చెల్లింపుల మార్కెట్లోకి అడుగుపెట్టాలని భావిస్తోంది. ఇప్పటివరకు దీనికి సంబంధించి రూమర్లు ఉన్నప్పటికీ, తాజాగా కంపెనీ యాపిల్‌పేను ప్రారంభించేందుకు భారతీయ బ్యాంకులతో చర్చలు జరపడంతో విషయం నిర్ధారణకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంకులతో యాపిల్ సంస్థ చర్చలు జరుపుతోంది. యాపిల్ గ్లోబల్ కార్డ్ కంపెనీలు మాస్టర్ కార్డ్, వీసా కంపెనీలతో కూడా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ప్రారంభం 2026 మధ్యలో జరగవచ్చు, కానీ తేదీ ఇంకా ఫైనల్ కాలేదు. యాపిల్‌పే మొదట డెబిట్, క్రెడిట్ కార్డులకు అనుమతించాలని భావిస్తోంది. ఆ తర్వాత ప్రభుత్వ ఆమోదం పొందిన తర్వాత యూపీఐ చెల్లింపులను యాడ్ చేసే అవకాశం ఉంది. అన్ని ప్రక్రియలు విజయవంతమైతే ఈ ఏడాది మధ్య నాటికి డిజిటల్ చెల్లింపుల సేవలను ప్రారంభించాలని కంపెనీ భావిస్తోంది. అయితే, ప్రస్తుతానికి ఎలాంటి ఖచ్చితమైన తేదీని ఖరారు చేయలేదు. దేశంలో కార్డ్ ఆధారిత చెల్లింపులతో పాటు, ప్రభుత్వ మద్దతున్న యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) విధానంలో లావాదేవీలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. మనదేశంలో యూపీఐ అత్యంత కీలకమైన డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ. యాపిల్‌పే ద్వారా ఇప్పటికే దేశీయంగా ఆధిపత్యం ఉన్న గూగుల్‌పే, ఫోన్‌పే, అమెజాన్, పేటీఎం లాంటి దిగ్గజాలకు పోటీ తప్పదని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

# వార్నర్ బ్రదర్స్ డీల్ నుంచి నెట్‌ఫ్లిక్స్ ఔట్

ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): గత కొన్ని నెలలుగా హాలీవుడ్ స్టూడియోల అమ్మకం విషయంలో నెట్‌ఫ్లిక్స్, పారామౌంట్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్న సంగతి తెలిసిందే. మొదట వార్నర్ బ్రదర్స్‌ను సుమారు 83 బిలియన్ డాలర్లకు దక్కించుకోవాలని నెట్‌ఫ్లిక్స్ భావించింది. అంతలోనే పారామౌంట్ స్కైడాన్స్ తన ఆఫర్‌ను షేరుకు 31 డాలర్లకు పెంచుతూ, మొత్తం డీల్ విలువను 111 బిలియన్ డాలర్లకు చేర్చింది. ఈ భారీ మొత్తాన్ని మ్యాచ్ చేయలేక, నెట్‌ఫ్లిక్స్ కో-సీఈఓలు టెడ్ సారండోస్, గ్రెగ్ పీటర్స్ తాము ఈ డీల్ నుండి తప్పుకుంటున్నట్లు అధికారికంగా ప్రకటించారు. "సరైన ధర వద్ద ఈ డీల్ మాకు లాభదాయకంగా ఉండేది, కానీ ప్రస్తుత రేటు వద్ద ఇది ఆర్థికంగా మాకు పొసగదు" అని వారు స్పష్టం చేశారు. నెట్‌ఫ్లిక్స్ ఈ డీల్ నుండి తప్పుకోవడానికి కేవలం డబ్బు మాత్రమే కారణం కాదు. రాజకీయ పరిణామాలు కూడా ప్రధాన పాత్ర పోషించాయి. వాషింగ్టన్ వర్గాల్లో నెట్‌ఫ్లిక్స్ పట్ల కొంత వ్యతిరేకత వ్యక్తమైంది. నెట్‌ఫ్లిక్స్ వంటి పెద్ద సంస్థ హాలీవుడ్ స్టూడియోలను కొనుగోలు చేస్తే మార్కెట్‌లో పోటీ తగ్గుతుందని అమెరికా ప్రభుత్వం ఆందోళన చెందింది.

అదే సమయంలో.. పారామౌంట్ యజమాని ఎల్లిసన్ కుటుంబాని కి ప్రస్తుత రాజకీయ నాయకత్వంతో ఉన్న సాన్నిహిత్యం వారి డీల్‌కు మార్గం సుగమం చేసింది. నెట్‌ఫ్లిక్స్ బోర్డ్ మెంబర్ సుసాన్ రైస్ చేసిన ప్రభుత్వ వ్యతిరేక వ్యాఖ్యలు కూడా నెట్‌ఫ్లిక్స్ ను రేసు నుంచి దూరం చేశాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పుడు పారామౌంట్ స్కైడాన్స్ వార్నర్ బ్రదర్స్‌ను దక్కించుకోవడంతో, ప్రపంచ మీడియా రంగంలో ఒక అతిపెద్ద శక్తి ఆవిర్భవించనుంది.

హ్యారీ పోటర్, బ్యాట్‌మ్యాన్ వంటి ఐకానిక్ బ్రాండ్‌లు, ఊబా, అఔఔ, డిస్కవరీ ఛానెల్‌లు ఇప్పుడు పారామౌంట్ నియంత్రణలోకి వెళ్లనున్నాయి. భవిష్యత్తులో మాక్స్ మరియు పారామౌంట్ స్ట్రీమింగ్ సర్వీసులు ఒకే




ప్లాట్‌ఫామ్‌గా మారే అవకాశం ఉంది. నెట్‌ఫ్లిక్స్‌లో వార్నర్ బ్రదర్స్ సినిమాలను చూడాలనుకున్న అభిమానుల ఆశలు అడియాశలయ్యాయి. ఇకపై ఈ కంటెంట్ పారామౌంట్ యాజమాన్యంలోని ప్లాట్‌ఫామ్‌లకే పరిమితం కావచ్చు. సినిమా థియేటర్ల భవిష్యత్తు పట్ల నెట్‌ఫ్లిక్స్ కంటే పారామౌంట్ ఎక్కువ సానుకూలతను కలిగి ఉంది, ఇది సినిమా ప్రేమికులకు మంచి వార్త. ఈ డీల్ నుండి తప్పుకున్నందుకు నెట్‌ఫ్లిక్స్‌కు సుమారు 2.8 బిలియన్ డాలర్ల 'బ్రేకప్ ఫీజు' (ఃతీవజీనిబీజూ ఈవవ) లభించనుంది. ఈ భారీ మొత్తాన్ని నెట్‌ఫ్లిక్స్ తన సొంత కంటెంట్ తయారీకి, షేర్ బై-బ్యాక్ కార్యక్రమాలకు ఉపయోగించనుంది. "వార్నర్ బ్రదర్స్ మాకు ఒక అదనపు ఆకర్షణ మాత్రమే, అత్యవసరం మాత్రం కాదు" అని నెట్‌ఫ్లిక్స్ తేల్చి చెప్పింది. 2026లో తమ ప్లాట్‌ఫామ్‌పై సుమారు 20 బిలియన్ డాలర్ల పెట్టుబడితో సరికొత్త ఒరిజినల్ సిరీస్‌లు, సినిమాలను తీసుకురావాలని నెట్‌ఫ్లిక్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

# కొత్త సిరీస్ జీడీపీ లెక్కింపునకు జీఎస్‌టీ, ఇ-వాహన్ వివరాలు




ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): 2022-23 ఆధార సంవత్సరంతో, కొత్త సిరీస్‌లో విడుదలయ్యే జీడీపీ వృద్ధి గణాంకాల్లో జీఎస్‌టీ, ఇ-వాహన్ గణాంకాల వివరాలనూ చేర్చనున్నారు. వంట మనిషి, డ్రైవరు సహా ఇంట్లో పనివాళ్లు అందించే సేవలను కూడా జీడీపీ లెక్కింపునకు పరిగణనలోకి తీసుకున్నారు. తద్వారా ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై మరింత కచ్చితత్వంతో కూడిన గణాంకాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి (2025 అక్టోబరు- డిసెంబరు) కొత్త సిరీస్‌లో జీడీపీ గణాంకాలను ప్రభుత్వం విడుదల చేయనుంది. కొత్త సిరీస్ గణాంకాలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానాల (ఎఫ్‌ఏక్యూ) ప్రకారం.. సంవత్సరాల పాటు ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పుల ప్రకారం, ఎప్పటికప్పుడు ఆధార సంవత్సరాన్ని మారుస్తుంటారు. ఇంతకు ముందు జీడీపీ గణాంకాల లెక్కింపునకు 2011-2012 ఆధార సంవత్సరంగా ఉండేది. ఇప్పుడు దీనిని 2022-23కు సవరించారు.

అయిదేళ్లకోసారి ఆధార సంవత్సరాన్ని మార్చాల్సి ఉన్నా.. కొవిడ్ పరిణామాలు, జీఎస్‌టీ అమలు కారణంగా.. ఇంతకుమునుపు ఆ పని ప్రభుత్వం చేయలేదు. పాత సిరీస్ గణాంకాలను 2026 డిసెంబరు కల్లా విడుదల చేస్తామని కేంద్ర గణాంకాలు, కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గణనకు కూడా ఆధార సంవత్సర సవరణపై కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే రిటెయిల్ ద్రవ్యోల్బణ గణాంకాలను కొత్త సిరీస్‌లో విడుదల చేశారు.


# కీర్తి సురేష్, ఆంటోని తట్టిల్ 'హౌస్ ఆఫ్ ఫన్'లో....



ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): నగరం నడిబొడ్డున పచ్చని ప్రకృతి ఒడిలో వ్యక్తిగత జ్ఞాపకాలు, వినూత్న కళాఖండాల కలయికతో నటి కీర్తి సురేష్ తన ఇంటిని ఒక అద్భుత ప్రపంచంగా తీర్చిదిద్దుకున్నారు. పదిహేనేళ్ళ ప్రేమ ప్రయాణానికి ప్రతీకగా నిలిచే ఈ 'హౌస్ ఆఫ్ ఫన్' విశేషాలు 'ఏషియన్ పెయింట్స్ - వేర్ ద హార్ట్ ఈజ్' సీజన్ 9, రెండో ఎపిసోడ్‌లో ఆమె మనతో పంచుకున్నారు. ఈ ఇంటికి వారు 'హౌస్ ఆఫ్ ఫన్' అని పేరు పెట్టుకున్నారు. అపార్ట్‌మెంట్ పై అంతస్తులో ఉన్న ఈ నివాసం నుంచి చుట్టూ ఉన్న ప్రకృతిని ఆస్వాదించవచ్చు. ధారాళంగా వచ్చే సూర్యరశ్మి, ప్రశాంతమైన వాతావరణం ఈ ఇంటి ప్రత్యేకత. 'కలిసి ఒక ఇల్లు నిర్మించుకోవడం అనేది ఒక అద్భుతమైన అనుభూతి. మాకు అన్నింటికంటే ముఖ్యమైనది సౌకర్యం' అని కీర్తి ఈ సందర్భంగా పేర్కొన్నారు. గోడపై నిలువుగా ఉన్న రెండు కాన్వాస్ పెయింటింగ్స్ అందరి దృష్టిని ఆకర్షిస్తాయి. ృ అందులో ఒకటి వారు ప్రేమించుకోవడం మొదలుపెట్టిన రోజు నాటి చంద్రుడి ఆకారం కాగా మరొకటి సరిగ్గా 15 ఏళ్ల తర్వాత వారి వివాహం జరిగిన రోజు నాటిది. తన పెళ్లి జ్ఞాపకాలను పంచుకునే క్రమంలో కీర్తి సహజంగానే మలయాళం, తెలుగు, తమిళ భాషల్లో మాట్లాడుతూ తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. సంప్రదాయం, ఆధునికత కలగలిసిన ఈ ఇల్లు కేవలం ఒక కట్టడంలా కాకుండా వారి 15 ఏళ్ల ప్రయాణానికి నిలువుటద్దంలా కనిపిస్తోంది. ఈ ఇంటి రూపకల్పనలో రంగులు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రకాశవంతమైన డెకర్, ఫర్నిచర్, ఛాయాచిత్రాలు, పచ్చని రంగులు ఆ ప్రదేశానికి జీవం పోస్తుంటే నలుపు-తెలుపు ఫ్లోర్ టైల్స్ ఇంటికి సమతుల్యతను, ప్రశాంతతను అందిస్తాయి. కీర్తి సురేష్ జాతీయ అవార్డు గెలుచుకున్న సమయంలో 'మహానటి' సినిమా గురించి వచ్చిన వార్తాపత్రిక క్లిప్పింగ్‌లతో తయారు చేసిన ఒక ఫ్రేమ్డ్ ఆర్ట్‌వర్క్ ఇక్కడ ఉంది. ఇది ఆమె నటనా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. ఈ దంపతుల బెడ్‌రూమ్ సంప్రదాయ, ఆధునిక అభిరుచుల కలయికగా ఉంటుంది. కేరళ శైలి మంచం, ఒక సంప్రదాయ అనుభూతిని ఇస్తుంది. ఏషియన్ పెయింట్స్ నిలయ ఆర్క్ అందించిన లైట్ గ్రే టెక్చర్డ్ వాల్ గదిలో మృదువైన, వెచ్చని వాతావరణాన్ని సృష్టిస్తుంది.

# ఇజ్రాయెల్‌లోనూ యూపీఐ సేవలు..

ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యూపీఐ) సేవలు ఇజ్రాయెల్‌కూ విస్తరించాయి. ఇది డిజిటల్ ఫైనాన్స్ సహకారంలో ప్రధాన మైలురాయిగా నిలవనుంది.ఆ దేశ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యూపీఐ పేమెంట్స్ విషయంలో ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఈ సందర్భంగా ఉమ్మడి విలేకరుల సమావేశంలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ పరిణామంపై సంతోషం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్‌లో యూపీఐ వినియోగం కోసం ఒప్పందం కుదరడం ఆనందంగా ఉంది. పరస్పర విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలపై ఏర్పడిన ఇరు దేశాల బంధం మరింత బలపడుతోందని చెప్పారు. తాము కీలకమైన, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నట్టు పేర్కొన్నారు. భారత్, ఇజ్రాయెల్ మధ్య డిజిటల్, ఆర్థిక భాగస్వామ్యం బలోపేతం




చేస్తూ, ఇజ్రాయెల్ దేశ చెల్లింపుల వ్యవస్థతో యూపీఐని అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా రెండు దేశాల మధ్య చెల్లింపులు వేగవంతంగా, సులభంగా, తక్కువ ఖర్చుతో పూర్తవుతాయి. రెండు దేశాల వ్యాపారాలు, ప్రజల డిజిటల్ చెల్లింపులు మరింత సులభతరంగా మారుతాయి.


# మణికొండలో 'చిటికి లూమ్స్' ప్రారంభం



ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): తెలంగాణ చేనేత కళా వైభవాన్ని, ఆధునిక డిజైన్లను మేళవిస్తూ వైషూస్ హ్యాండ్లూమ్స్ హ్యాండిక్రాఫ్ట్స్ అండ్ ఆర్గానిక్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'చిటికి లూమ్స్' నూతన షోరూమ్ ను తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మణికొండలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కంపెనీ ఓనర్ వైష్ణవి నిఫ్ట్ స్టూడెంట్ కావడం, ప్రధానమంత్రి గారి 'లఖ్ పతి దీదీ' ప్రోగ్రాం కింద శిక్షణ పొందడం చాలా గొప్ప విషయమన్నారు. ఇది కేవలం అమ్మకాల కోసమే కాదని, ఒక 'డెమో లూమ్' (మగ్గం) కూడా ఇక్కడ చేయడం జరిగిందని తెలిపారు. పవర్ లూమ్ మీద యంత్రం చేసే పని గంటల్లో అయిపోవచ్చు కానీ, చేనేత మగ్గం మీద అదే పని చేయడానికి కనీసం ఐదు రోజుల సమయం పడుతుందని చెప్పారు. ఆ కష్టాన్ని, ఆ కళను కస్టమర్లు నేరుగా చూసి అర్థం చేసుకున్నప్పుడే, మన చేనేత ఉత్పత్తులకు విలువ పెరుగుతుందన్నారు. పాశ్చాత్య దేశాల్లో చేతి పనికి ఎంత డిమాండ్ ఉందో మనందరికి తెలుసన్నారు. ఇక్కడ ఒకే చోట పెయింటింగ్, ఎంబ్రాయిడరీ కలయికతో కూడిన ఇక్కత్, గద్వాల్, కంచి, ధర్మవరం వంటి సౌత్ సిల్క్స్ అన్నీ ఒక అందమైన 'బొకే' లాగా కొలువుదీరాయన్నారు. కస్టమర్ల అభిరుచికి తగ్గట్టు డిజైన్లను అందించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వం ఎన్ని ప్రోత్సాహకాలు అందించినా యువత ఈ రంగంలోకి ముందుకు రానంత కాలం చేనేత కళకు భవిష్యత్తు ఉండదన్నారు. యువతరం కొత్త టెక్నాలజీతో, ఆధునిక ఆలోచనలతో ముందుకు వస్తేనే ఈ రంగం నిలబడుతుందని చెప్పారు. అందుకే ప్రభుత్వం కూడా ఎంఎస్‌ఎంఈ ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరచడానికి కృషి చేస్తోందన్నారు. చేనేత కమ్యూనిటీ నుంచి యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా చేనేత అభివృద్ధి కమిషనర్ డాక్టర్ ఎస్ అరుణ్ కుమార్ 'చిటికి లూమ్స్' షోరూమ్ ప్రారంభం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా ఈ సంస్థ సీఈఓ వైష్ణవి కేవలం ఒక వ్యాపారవేత్త మాత్రమే కాదని, చేనేత రంగంపై అవగాహన ఉన్న నిఫ్ట్ విద్యార్థిని అన్నారు. భారత ప్రభుత్వం చేనేత రంగాన్ని ప్రోత్సహించడానికి రకరకాల పథకాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా ఒక ప్రోగ్రాం ద్వారా ఆమె చెన్నైలో అత్యున్నత స్థాయి శిక్షణ పొందారన్నారు.

ఆమె సొంతంగా చేనేత కమ్యూనిటీకి చెందిన వ్యక్తి కావడం, దానికి తోడు నిఫ్ట్‌లో డిజైనింగ్ నేర్చుకోవడం లఖ్ పతి దీదీగా ఎంపికవ్వడం ఇవన్నీ అద్భుతమైన ప్రొడ్యూసర్ కంపెనీ ఏర్పాటుకు దారితీశాయన్నారు. యువత ఇలాంటి బాధ్యతను తీసుకున్నప్పుడే మన చేనేత కళ అంతర్జాతీయ స్థాయికి చేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండ్ఫేమ్ సీఈఓ, విజువల్ ఆర్టిస్ట్, స్కిల్స్ ట్రైనర్, సినీ నటి గీతా దాస్యం భాస్కర్ పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ కంటెంట్, పిల్లల భద్రతకు



## - డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లదే బాధ్యత

ముంబై, ఫిబ్రవరి, 28 (సూర్యసేన ప్రతినిధి): డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు తాము హోస్ట్ చేసే కంటెంట్‌కు బాధ్యత వహించాలని, పిల్లలు, పౌరుల ఆన్‌లైన్ భద్రతకు జవాబుదారీ వారిదేనని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. జరిగిన డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్(డీఎన్‌పీఏ) కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగానికి సంబంధించి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్క యూజర్ అనుమతి లేకుండా వారి వాయిస్, ఫేస్, పర్సనాలిటీని వాడుకోవడానికి వీల్లేదు. ఇంటర్నెట్ స్వభావం ఇప్పుడు మారిపోయింది, ఏఐ-జనరేటెడ్ కంటెంట్ వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. వేల సంవత్సరాలుగా నిర్మించిన సంస్థలపై నమ్మకాన్ని బలోపేతం చేయడంలోని ప్రాధాన్యతను అర్థం చేసుకోవాలి. నమ్మకంపైనే ఈ సమాజం ఏర్పడింది. కుటుంబం, న్యాయవ్యవస్థ, మీడియా, శాసనవ్యవస్థలు కూడా దీనిపై ఆధారపడే కొనసాగుతున్నాయి. మీడియా ఎల్లప్పుడు ధృవీకరించిన సమాచారాన్నే పబ్లిష్ చేస్తోంది, ఆ కంటెంట్‌కు బాధ్యత వహిస్తోందన్నారు. ఇదే తరహాలో డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు కూడా బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇదే సమయంలో డీప్‌ఫేక్ కారణంగా డిజిటల్ వినియోగంపై సందేహాలు నెలకొన్నాయి. జరిగిన డిజిటల్ న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్(డీఎన్‌పీఏ) కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) వినియోగానికి సంబంధించి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏ ఒక్క యూజర్ అనుమతి లేకుండా వారి వాయిస్, ఫేస్, పర్సనాలిటీని వాడుకోవడానికి వీల్లేదు.

# రాకాస టీజర్ విడుదల తేదీ ఫిక్స్



మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ మూవీలతో మంచి గుర్తింపును సంపాదించుకున్న నటులలో సంగీత్ శోభన్ ఒకరు. ఈయన ఇప్పటివరకు తక్కువ సినిమాల్లో నటించినా మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఈ నటుడు రాకాస అనే చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఇందులో నయన్ సారిక హీరోయిన్గా కనిపించనుండగా, పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదల ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్న ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహిస్తుంది. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ మూవీ విడుదల తేదీ దగ్గర పడడంతో ప్రమోషన్ల స్పీడును పెంచారు. తాజాగా ఈ మూవీ యూనిట్

ఈ సినిమాకు సంబంధించిన టీజర్ విడుదల తేదీని అనౌన్స్ చేసింది. మార్చి 1వ తేదీన ఈ చిత్ర టీజర్ను రిలీజ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ మూవీ టీజర్ గనుక ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నట్లయితే ప్రేక్షకుల్లో ఈ హర్రర్ ఫాంటసీ చిత్రంపై అంచనాలు భారీగా పెరిగే అవకాశం చాలా వరకు ఉంది. కొన్ని రోజుల క్రితం నిహారిక ఈ సినిమా ఈవెంట్ లో మాట్లాడుతూ... ఇదొక వినూత్నమైన ఫాంటసీ కామెడీ డ్రామా అని, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని ధీమా వ్యక్తం చేసింది.

## సూపర్ హిట్ కాంబోలో సాయి పల్లవి



సూపర్ హిట్ కాంబో విజయ్ సేతుపతి, మణిరత్నం మరోసారి జతకట్టబోతున్నారు. లైకా ప్రొడక్షన్స్ సమర్పణలో మద్రాసు టాకీస్ బ్యానర్‌పై రూపొందిన 'చెక్క చివంద వానమ్' అనే చిత్రంతో ఇప్పటికే ఈ కాంబో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మూవీ తెలుగులో 'నవాబ్' పేరుతో విడుదలైంది. అయితే ఇప్పుడు విజయ్ సేతుపతి, మణిరత్నం కాంబోలో రాబోతున్న ఈకొత్త సినిమా మునుపటి ప్రాజెక్ట్ కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని ఇప్పటికే సేతుపతి పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ కూడా కంప్లీట్ అయినట్లు తమిళ వర్గాల్లో టాక్ నడుస్తుంది. దీంతో ఈ చిత్రం ఎప్పుడు పట్టాలెక్కనుందని ఆడియన్స్ చూస్తుండగా.. తాజాగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ బజ్ నెట్టింట దర్శనమిచ్చింది. ఇందులో ఫిమేల్ లీడ్ కోసం నేచురల్ బ్యూటీ సాయిపల్లవిని సంప్రదించారని సమాచారం. లైకా ప్రొడక్షన్స్ సమర్పణలో మద్రాసు టాకీస్ బ్యానర్‌పై రూపొందిన 'చెక్క చివంద వానమ్' అనే చిత్రంతో ఇప్పటికే ఈ కాంబో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ మూవీ తెలుగులో 'నవాబ్' పేరుతో విడుదలైంది. అయితే ఇప్పుడు విజయ్ సేతుపతి, మణిరత్నం కాంబోలో రాబోతున్న ఈకొత్త సినిమా మునుపటి ప్రాజెక్ట్ కంటే పూర్తిగా భిన్నంగా ఉంటుందని ఇప్పటికే సేతుపతి పంచుకున్నారు. కథ నచ్చడంతో సాయి పల్లవి కూడా ఈ ప్రాజెక్ట్ ఓకే చేసిందని తెలుస్తుండగా.. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.

## ఈ సారి పర్ఫామెన్స్ బద్దలైపోద్ది




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషనల్‌లో వస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాల్లో బిజీగా ఉన్న ఈ చిత్రం మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. దీంతో ఫ్యాన్స్‌తో పాటు సిని ప్రియులు కూడా ఈ మూవీ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రంపై అంచనాలు భారీగా పెరిగిపోగా.. ప్రమోషనల్ కంటెంట్‌తో మరింత హైప్ పెంచే ప్రయత్నం చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే రీసెంట్‌గా మరో కొత్త పోస్టర్ రిలీజ్ చేస్తూ.. 'ఈ సారి పర్ఫామెన్స్ బాద్దలైపోద్ది.. మీ అభిమాన ఉస్తాద్‌ను పూర్తి స్థాయిలో చూడటానికి అండ్ కల్ట్ కెప్టెన్ యొక్క ట్రేడ్‌మార్క్ బ్లాక్‌బస్టర్ వినోదాన్ని ఎంజాయ్ చేయడానికి సిద్ధంగా ఉండండి' అంటూ తెలిపారు. ఇందులో శ్రీలీల, రాశిఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా.. పార్థిబన్ కె యస్ రవికుమార్, ఎల్ బి శ్రీరామ్, రావు రమేష్, రాంకీ, కె జి ఎఫ్ అవినాష్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

## మరో భారీ మల్టీ స్టారర్ రెడీ...



బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి తన మచ్ ఎవైటెడ్ నెక్స్ట్ మూవీ అనౌన్స్‌మెంట్‌తో మరోసారి అందరిలో ఆసక్తిని పెంచారు. వరుసగా తొమ్మిది బాక్సాఫీస్ విజయాలతో అదరగొట్టిన అనిల్ రావిపూడి కొత్త ప్రాజెక్ట్‌లో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా నటించనున్నారు. ఈ2, ఈ3, సంక్రాంతికి వస్తున్నం వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌ల తర్వాత అనిల్, వెంకటేష్ కలయికలో వస్తున్న ఐదవ చిత్రం కావడం విశేషం. అలాగే సంచలనాత్మక బ్లాక్‌బస్టర్ పటాస్ తర్వాత కళ్యాణ్ రామ్‌తో రెండవ చిత్రం. దర్శకుడు అనిల్ రావిపూడి దగ్గుబాటి, నందమూరి కుటుంబాల నుంచి వచ్చిన స్టార్స్‌ని కలిపి ఈ కొత్త చిత్రాన్ని ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైనర్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో రూపొందిస్తున్నారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే కంప్లీట్ ఎంటర్టైనర్‌గా ఉండబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉంది, ప్రాజెక్ట్ చుట్టూ ఉన్న భారీ అంచనాలను తగ్గట్టుగా దర్శకుడు స్క్రిప్ట్‌ను జాగ్రత్తగా మెరుగుపరుస్తున్నాడు. ఈ2, ఈ3, సంక్రాంతికి వస్తున్నం వంటి బ్లాక్‌బస్టర్ ఎంటర్‌టైనర్‌ల తర్వాత అనిల్, వెంకటేష్ కలయికలో వస్తున్న ఐదవ చిత్రం కావడం విశేషం. అలాగే సంచలనాత్మక బ్లాక్‌బస్టర్ పటాస్ తర్వాత కళ్యాణ్ రామ్‌తో రెండవ చిత్రం.

దర్శకుడు అనిల్ రావిపూడి దగ్గుబాటి, నందమూరి కుటుంబాల నుంచి వచ్చిన స్టార్స్‌ని కలిపి ఈ కొత్త చిత్రాన్ని ఒక క్లీన్, టిపికల్ అనిల్ ఎంటర్‌టైనర్‌గా అందరికీ కనెక్ట్ అయ్యే కథాంశంతో రూపొందిస్తున్నారు. సాంకేతిక బృందం గురించి వివరాలు, ఇతర నటీనటుల వివరాలు త్వరలో తెలియజేస్తారు. ఈ చిత్రం 2027 సంక్రాంతికి విడుదల కానుంది.

## అందుకే.. ధైర్యంగా చెబుతున్నాం



సుహాస్, శివానీ నాగారం జంటగా రూపొందిన చిత్రం 'హే బల్‌వంత్'. గోపీ అచ్చర దర్శకుడు. త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి.నరేంద్రరెడ్డి నిర్మించారు. బన్నీవాస్, వంశీనందిపాటి తమ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీవాస్ వర్క్స్ బ్యానర్స్‌పై ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.

ఇటీవల విడుదలైన ఈచిత్రం ప్రేక్షకుల విశేష ఆదరణతో బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తొలిసారి వినూత్నంగా థ్యాంక్స్ మీట్ ఫర్ బ్రేక్ ఈవెన్ డన్ ఈవెంట్‌ని నిర్వహించింది. నిర్మాత బి.నరేంద్రరెడ్డి మాట్లాడుతూ,'మా బ్యానర్‌లో వచ్చిన తొలి సక్సెస్ ఇది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరూ ఎంతో సంతృప్తి చెందారు. ఓ మంచి సినిమా తీశానని అభినందించారు. కొన్ని థియేటర్లకు వెళ్ళి నేను ప్రేక్షకుల మధ్యలో కూర్చుని సినిమా చూశాను. అందరూ బాగా ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమాని ఇంకా చూడని వారు ఎవరైనా ఉంటే చూడగలరని ఆశిస్తున్నాను' అని అన్నారు. ''అంబాజీ పేట' సినిమా తరువాత నా సినిమాల కలెక్షన్లు మినిమమ్ నెంబర్లు కూడా కనబడకపోవడంతో భయపడ్డాను. అయితే ఈ సినిమా వసూళ్ళు చూశాక ధైర్యం వచ్చింది. ఓవర్సీస్‌లోనూ మంచి కలెక్షన్లు వచ్చాయి. చాలా రోజుల తరువాత నా సినిమాకి ఓటీటీలో కూడా మంచి ఫ్యాన్సీ రేటు వచ్చింది' అని హీరో సుహాస్ చెప్పారు.

## మెగా ఫ్యామిలీలో మోగనున్న పెళ్లి బాజాలు




మెగా ఫ్యామిలీలో పెళ్లి బాజాలు మోగబోతున్నాయి. నిర్మాత అల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు శిరీష్ వివాహ తేదీ దగ్గరపడుతుండటంతో సెలబ్రేషన్స్ మొదలెట్టారు. తన ప్రియురాలు నయనికతో కలిసి మార్చి 6వ తేదీన పెళ్లిపీటలు ఎక్కబోతున్నట్లు అధికారికంగా ప్రకటంటించారు. మార్చి 2వ తేదీన అల్లు స్టూడియోస్‌లో ప్రీవెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. ఈ మేరకు శిరీష్ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. దీంతో అల్లు వారి ఇంట వేడుకలు ఆరంభం అయ్యాయి. ప్రస్తుతం హల్దీ ఫంక్షన్ వేడుకగా సాగుతోంది. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను అల్లు శిరీష్ వదిన, అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో విడుదల చేశారు. అల్లు శిరీష్, నయనికల నిశ్చితార్థ వేడుక గత ఏడాది అక్టోబర్ 31వ తేదీన జరిగిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది అల్లు అరవింద్ కుటుంబం. ఈ సందర్భంగా వారు ఉంగరాలు మార్చుకున్నారు. అప్పట్లో పెళ్లి తేదీని వెల్లడించలేదు. ఈ ఏడాది పెళ్లి జరుగుతుందనే హింట్ అప్పుడే ఇచ్చారు. దీనికి సంబంధించిన కొన్ని ఫొటోలను అల్లు శిరీష్ వదిన, అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి సోషల్ మీడియాలో విడుదల చేశారు. అల్లు శిరీష్, నయనికల నిశ్చితార్థ వేడుక గత ఏడాది అక్టోబర్ 31వ తేదీన జరిగిన విషయం తెలిసిందే. కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది అల్లు అరవింద్ కుటుంబం.

## తమిళనాడు డిస్ట్రిబ్యూషన్ డీటెయిల్స్ ఇవే




కన్నడ స్టార్ హీరో యాష్ ప్రస్తుతం టాక్సిక్ అనే స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్లో హీరోగా నటిస్తున్నాడు. దీనిని మార్చి 19వ తేదీన విడుదల చేయనున్నారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడడంతో ఈ మూవీ యూనిట్ ఈ సినిమాకు సంబంధించిన అన్ని ఏరియాల థియేటర్ హక్కులను అమ్మివేస్తూ వస్తున్నారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల థియేటర్ హక్కులను సేల్ చేశారు.

E-PAPER
visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com